ప్రకృతి సిద్ధంగా

# వసంతమండపం శోభాయమానం

-నేటి నుండి వసంతోత్సవాలు





తిరుమల,ఏప్రిల్ 9ప్రభాతవార్తప్రతినిధి: శ్రీవారి ఆలయానికి పడమరవైపు ఉన్న వసంత మండపాన్ని సహజప్రకృతిసిద్ధంగా పలు రకాల వివిధ జాతి పండ్లు, పుష్పాలు, వన్యప్రాణుల చిహ్నాలు, వట్టివేర్లతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. మూడురోజుల వసంతోత్సవాల్లో తొలిరోజు నేటి 2గంటలకు మధ్యాహ్నం శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామివార్లకు విశేష స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. రెండవరోజు 11వతేదీ శుక్రవారం రథోత్సవం, 12వతేదీ చివరగా శనివారం మలయప్పస్వామికి, కోదండరామ స్వామికి, శ్రీకృష్ణస్వామి ఉత్సవర్లకు విశేష స్నపన తిరుమంజనం వేదోక్తంగా నిర్వహించి అనంతరం ఆలయ మాఢవీధుల్లో ఊరేగుతారు. శ్రీవేంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులకు వేసవితాపం నుండి ఉపశమనం కోసం శాస్త్రోక్తంగా వసంతోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ.

# తిరుపతి - చిత్తూరు




## ఒంటిమిట్టకు 70వేల తిరుమల లడ్డూలు

-రేపు భక్తులకు ప్రసాదంగా వితరణ

తిరుమల,ఏప్రిల్ 9ప్రభాతవార్తప్రతినిధి: ఏకశిలానగరం కడపజిల్లా ఒంటిమిట్టలోని కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో శుక్రవారం సాయంత్రం జరిగే కల్యాణోత్సవానికి తిరుమల వెంకన్న లడ్డూలు అందజేయనున్నారు. 70వేల లడ్డూలను ప్రత్యేకంగా తయారుచేసిన తిరుమల ఆలయ పోటు కార్మికులు వీటిని ప్రత్యేక అట్టబాక్సుల్లో ఉంచి ప్యాకింగ్ చేశారు.



## మున్సిపల్ చైర్‌పర్సన్ నక్క భానుప్రియపై

# వీగిన అవిశ్వాస తీర్మానం



### గైర్ హాజరైన ఆరు మంది వ్యతిరేక వర్గ కౌన్సిలర్లు

వెంకటగిరి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

మున్సిపల్ చైర్ పర్సన్ నక్క భానుప్రియపై పెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. చైర్పర్సన్‌కు అనుకూలంగా 19 మంది సమావేశానికి హాజరై మద్దతు తెలిపారు. నక్క భానుప్రియ అనుకూలంగా 19 మంది కౌన్సిలర్లు మద్దతు తెలిపారు. మున్సిపాలిటీలో 25 మంది కౌన్సిలర్లు వైయస్సార్కాంగ్రెస్ పార్టీకి చెందినవారే. అయితే ముగ్గురు తెలుగుదేశం పార్టీలో చేరారు. మరో ముగ్గురు దంతు శారదకు మద్దతు తెలిపారు. అయితే చైర్ పర్సన్‌కు వ్యతిరేకంగా ఉన్న ఆరు మంది కౌన్సిలర్లు సమావేశానికి హాజరు కాలేదు. అవిశ్వాస తీర్మానం వీగిపోవడం ఆనందంగా ఉంది అని చైర్పర్సన్ నక్క భానుప్రియ అన్నారు. నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి చొరవ వల్లనే నాకు మరల పదవి నిలిచింది అని ఆమె తెలిపారు. అవిశ్వాస తీర్మానం కార్యక్రమంలో ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్సీ మురళీధర్, పాల్గొన్నారు. చైర్పర్సన్ భానుప్రియ కు రాంకుమార్ రెడ్డి అభినందనలు తెలిపారు. మున్సిపల్ కార్యాల వద్ద ఎలాంటి సంగతులు రాకుండా డీఎస్పీ గీత, సీఐ ఏవి రమణ, ఎస్సైలు సుబ్బారావు, గోపి సిబ్బంది బందోబస్తు ఏర్పాటు చేశారు.

**అవిశ్వాస తీర్మానం గాలికి కోట్టుకోని పొయింది: రాంకుమార్‌రెడ్డి**

**వెంకటగిరిరూరల్:** అబద్దాలు చెప్పి అధికారం లోకి వచ్చిన కూటమి ప్రభుత్వంకు వెంకటగిరి మున్సిపల్ కౌన్సిలర్లు తగిన బుద్ది చెప్పారని అంతే కాకుండా టిడిపి ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానం గాలికి కొట్టుకోని పొయిందని వెంకటగిరి వైసిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ నేదుమల్లి రాంకుమార్‌రెడ్డి అన్నారు.బుధవారం నేదురుమల్లి రాంకుమూర్‌రెడ్డి పార్టీ కార్యలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లడుతూ అధికారం దుర్వినియోగం చేసి దొడ్డిదారిలో మున్సిపల్ చైర్మేన్ పదవిని కాజెయ్యాలని చూసారని అయితే వైసిపి కౌన్సిలర్లు సమిష్టిగా నిలబడి అవిశ్వాస తీర్మాణాన్ని తిప్పికొట్టిరని అన్నారు.అంతే కాకుండా25 మంది కౌన్సిలర్లు మా గుర్తు మీద గెలిస్తే 6 మందిని లాకుందిని అయితే 19 మంది మా వైపు నిలబడినట్లు వివరించారు.వెంకటగిరి లో రెడ్ బుక్ రాజ్యాంగం పని చెయ్యదని ఇక్కడ మాజీ సియం జగన్ రూలింగ్ మాత్రమే పని చేస్తుతందని తెలిపారు.

## ఫలించిన నేదురుమల్లి వ్యూహం.. చిత్తయిన ప్రత్యర్థి వర్గం...



మున్సిపల్ చైర్ పర్సన్ అవిశ్వాస తీర్మానం వీగిపోయేందుకు వైసిపి నియోజకవర్గం నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి వ్యూహం సఫలమైంది. ప్రత్యర్థ వర్గం నేదురుమల్లి వ్యూహంతో చిత్తయ్యారు.

మున్సిపల్ సమావేశానికి కూడా ప్రత్యర్థ వర్గం హాజరు కాలేదు. మున్సిపాలిటీలో 25 మంది కౌన్సిలర్లు ఉండగా ముగ్గురు టిడిపిలో చేరారు. మిగిలిన వారిలో ఆరు మంది దొంతు శారద వైపు వెళ్ళారు. 19 మంది కౌన్సిలర్లను నేదురుమల్లి గ్రూప్ చేసి అవిశ్వాస తీర్మానాన్ని వీగిపోయేటట్టు చేశారు. నేదురుమల్లి తనదైన శైలిలో రాజకీయ చక్రం తిప్పారు. 16 మంది మొదట అవిశ్వాస తీర్మానానికి సంతకాలు చేయగా అనంతరం ఆరు మంది ప్రత్యర్థి వర్గం వైపు వెళ్లారు. 9వ తేదీ జరిగే అవిశ్వాస తీర్మానాన్ని వాయిదా వేయించాలని అధికార పార్టీ వారు చేసిన ప్రయత్నాలు విఫలం అయ్యాయి. మొత్తం మీద నేదురుమల్లి వ్యూహం ఫలించింది.

# చిత్తూరు అభివృద్ధికి కీలక అడుగు

### తిరుపతి-కాట్పాడి రైల్వే లైన్ డబ్లింగ్‌కు కేంద్ర మంత్రి వర్గం ఆమోదం

### రైల్వే డబుల్ లైన్ ఏర్పాటుకు రూ.1,332 కోట్లు మంజూరు

### ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు



చిత్తూరు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:

చిత్తూరు జిల్లా అభివృద్ధికి మరో కీలక అడుగు పడింది. తిరుపతి-కాట్పాడి రైల్వే లైన్ డబ్లింగ్‌కు కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. అలాగే తిరుపతి-కాట్పాడి వయా చిత్తూరు రైల్వే డబుల్ లైన్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం 1,332 కోట్ల రూపాయలు మంజూరు చేసింది. తిరుపతి నుండి కాట్పాడి వరకు 104 కిమీల డబుల్ లైన్ ఏర్పాటుకు కేంద్ర మంత్రి వర్గం బుధవారం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తిరుపతి-కాట్పాడి డబుల్ లైన్ ఏర్పాటుకు కృషి చేస్తామని ఎన్నికల సందర్భంగా తెలుగుదేశం ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన దగ్గుమళ్ళ ప్రసాదరావు ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఎంపీగా బాధ్యతలు నిర్వహిస్తున్న దగ్గుమళ్ళ ప్రసాదరావు పట్టుబట్టి తిరుపతి-కాట్పాడి రైల్వే లైన్ డబ్లింగ్ మంజూరు చేయించారు. ఎంపీగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ఢిల్లీ వెళ్ళిన ప్రతిసారి కేంద్ర రైల్వే మంత్రిని కలిసి ఈ విషయంను ప్రస్తావించి పలు విన్నపాలు చేశారు. ఈ మేరకు కేంద్ర మంత్రి వర్గం బుధవారం తిరుపతి-కాట్పాడి రైల్వే లైన్ డబ్లింగ్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తిరుపతి-కాట్పాడి రైల్వే డబ్లింగ్‌తో చిత్తూరు అభివృద్ధికి కీలక అడుగు పడనుంది. గతంలో చిత్తూరు రైల్వే స్టేషన్‌లో ఆగని పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ళు ఇక జిల్లా కేంద్రం చిత్తూరు రైల్వే స్టేషన్‌లో ఆగనున్నాయి. అలాగే పుణ్యక్షేత్రాలకు నిలయమైన తిరుపతి, తిరుచానూరు, శ్రీపద్మావతి అమ్మవారి ఆలయం, కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయం, వేలూరు గోల్డెన్ టెంపుల్ వంటి ఆలయాలను సందర్శించుకోవాలనుకునే భక్తులు ఇకపై నేరుగా చిత్తూరు రైల్వే స్టేషన్ చేరుకుని అక్కడి నుండి వెళ్ళి దర్శించుకోవడానికి సౌకర్యం కలుగబోతుంది. అలాగే తిరుపతి-కాట్పాడి రైల్వే లైన్ డబ్లింగ్‌తో టూరిజం హబ్‌గా మారే అవకాశం వుంది. కేంద్ర మంత్రివర్గం తిరుపతి-కాట్పాడి రైల్వే లైన్ డబ్లింగ్, తిరుపతి-కాట్పాడి రైల్వే డబుల్ లైన్ ఏర్పాటుకు ఆమోదం తెలపడంతో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు కేంద్ర రైల్వే శాఖకు కృతజ్ఞతలు తెలిపారు.

# రూ.7.8కోట్లతో గిరిప్రదక్షణ రోడ్డు

### రూ.1.8కోట్లతో కౌంటర్లు.. వేగంగా కదులుతున్న అభివృద్ది ఫైళ్ళు





భక్తుల సదుపాయాలకు ఏర్పాటు చేసిన కౌంటర్ షెడ్డు, ఎంతో కాలంగా నిర్మాణానికి నోచుకోని గిరిప్రదక్షిణ రోడ్డు

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 9 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయాధికారి డి.బాపిరెడ్డి మహాశివరాత్రి చెల్లింపులు చేసిన తరువాత అభివృద్దిపై దృష్టిసారించారు.పలు కీలక ఫైళ్ళపై బుధవారం సంతకం చేసి కమిషనర్ కార్యాలయ ఆమోదానికి పంపినట్లు తెలిసింది.భక్తులకు సంబంధించిన సదుపాయాల కల్పనకు కీలకమైననిర్ణయాలు తీసుకకుంటున్నారు.ఓ వైపు మాస్టర్‌ప్లాన్‌కు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయటానికి ఇంజనీరింగ్ విభాగంతో సమన్వయం చేసుకుంటూ మరో వైపు అభివృద్ధికి సంబంధించిన పనుల నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మూడేళ్ళుగా ఆగిన కైలాసగిరి ప్రదక్షిణలో ఏడు కిలో మీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ.7.8కోట్లతో ప్రతిపాదనలు ఇంజనీరింగ్ విభాగం సిద్ధం చేసారు. గతంలో 9కిలో మీటర్ల రోడ్డును సుమారు రూ.18కోట్లతో చేపట్టారు.ప్రస్తుతం మిగిలిన ఏడు కిలో మీటర్ల రోడ్డును రూ.7.8కోట్లతో చేపట్టటానికి అంచనాలు సిద్ధం చేసారు.

**రూ.1.8కోట్లతో కొత్త షెడ్డులు:**

శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వచ్చిన భక్తులు నాలుగుగోపురాల లోపలకు ప్రవేశించిన తరువాత ఎలాంటి ఇబ్బందులు, వ్యాపారధోరణి లేకుండా శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సూచనలతో ఇఓ బాపిరెడ్డి ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకొని లోపల నిర్వహిస్తున్న కౌంటర్లు, రాహుకేతుదోష నివారణ పూజా సామగ్రి ప్యాకింగ్ కేంద్రాలను బయటకు పంపటానికి నిర్ణయించారు. ఇందుకు 1,2వ గోపురాల మధ్య ప్రత్యేక షెడ్డును నిర్మిస్తున్నారు.ఇక్కడ ఏడు కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. కింద ఫ్లోరింగ్,భక్తులు సెదతీర్చుకోవటానికి సదుపాయాలు కల్పించుటకు రూ.1.8కోట్లుతో ప్రతిపాదనలు సిద్ధం చేసారు.వీటిని ఇంజనీరింగ్ విభాగం వ్యక్తిగతంగా దేవాదాయశాఖ కమిషనర్ కార్యాలయానికి వెళ్ళి వివరించి అనుమతి పొందటానికి సిద్ధం చేస్తున్నారు.ఇప్పటికే మహాశివరాత్రి సందర్భంగా చక్కటి సిమెంటు రోడ్లను నిర్మించారు.ఆలయం లోపలకు ప్రవేశిస్తే టిక్కెట్లు కొనుగోలు చేయాలి? ఎటు వెళ్ళాలో ఏమో అనే సందిగ్ధం లేకుండా భక్తులు ఒకే చోట ఏ టిక్కెట్టు కావాలంటే ఆ టిక్కెట్టు కొనుగోలు చేసి ఎవరైనా సరే రెండవ గోపురం నుంచే ప్రవేశించాల్సి ఉంటుంది.

## ప్రేమికురాలు అనుమానిత మృతి..

### కేసు నమోదు



చంద్రగిరి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:

చంద్రగిరి మండలం, నరశింగాపురంకు చెందిన ప్రేమికురాలు అనుమానస్పద మృతిపై కేసు నమోదు చేసినట్లు సిఐ సుబ్బరామిరెడ్డి తెలిపారు. రామచంద్రాపురం మండలం, నెత్తకుప్పంకు చెందిన అజయ్ మిట్టపాళ్యం పంచాయతీ, కొత్తూరు దళితవాడలో వుంటున్న సోదరి ఇంటికి వచ్చి వెళుతూ నరశింగాపురంకు చెందిన ఓ మైనర్ బాలికతో ప్రేమలో పడ్డాడు. 6 మాసాల క్రితం మైనర్ బాలిక గర్భం దాల్చడంతో బాలిక తల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు నిందితుడిపై ఫోక్సో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. బాలిక తండ్రి కుటుంబానికి దూరం కావడంతో తల్లి కష్టపడి పిల్లలను పోషించుకున్నట్లు తెలిసింది. బాలికకు అబార్షన్ చేయించిన తల్లి ఇంట్లోనే జాగ్రత్త చేసుకున్నది. ఈ క్రమంలో అజయ్ బెయిల్‌పై విడుదల కావడంతో బాలిక తిరిగి అతన్ని కలుస్తున్నట్లు తల్లికి అనుమానం కలిగింది. ఇదిలా వుండగా శుక్రవారం బాలిక మృతి చెందడం, వున్నపళంగా అంత్యక్రియలు పూర్తి చేయడంతో పలు అనుమానాలకు దారితీసింది. దీంతో సమాచారం అందుకున్న డిఎస్పీ ప్రసాద్, సిఐ సుబ్బరామిరెడ్డి, ఎస్ఐ అనిత తమ సిబ్బందితో గ్రామానికి చేరుకుని పరిశీలించారు. అనుమాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# వైద్యం వికటించడంతో బిడ్డ తల్లి మృతి

### మా అమ్మను చూపించండి అని రోధిస్తున్న పిల్లలు



నాగభూషణ(ఫైల్‌ఫోటో)

కేవీబీ పురం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త: మండలకేంద్రమైన కేవీబీ పురం బీసీ కాలనీలో ఉంటున్న మోహన్ భార్య నాగభూషణలు కూలీ పనులకు వెళ్లి జీవనం సాగిస్తున్నారు. మోహన్ భార్య నాగభూషణ (35)కు కాలు నొప్పి రావడంతో చెన్నైలోని విజయ ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడి నుంచి శ్రీ లలితాంబిక మెడికల్ కాలేజీ అప్లియేటెడ్ ఎంజీ ఆర్ హెల్త్ ఎడ్యుకేషనల్ రీసర్చ్ సెంటర్‌లో హఠాత్తుగా వారే చేర్పించుకోవడం జరిగింది. అప్పటికే నాగభూషణ మృతి చెందిందని ఆస్పత్రి వర్గాలు తెలపడంతో చాలా బాధవేసిందని రోధించారు. అంతటి కార్పొరేట్ ఆస్పత్రిలో ఇంజక్షన్ వేసి నా భార్యని చంపేశారని మృతురాలు నాగభూషణ భర్త మోహన్ విలేకరుల వద్ద బోరున విలపించారు. నాకు న్యాయం చేయాలని ఆయన కోరారు. నా ఇద్దరు పిల్లలకు నా భార్యని ఎలా చూపించాలని బోరున విలపించారు. 7వ తేదీ ఆస్పత్రిలో చేర్చడంతో అక్కడ చికిత్స పొందుతూ 8వ తేదీ మృతి చెందడం పోస్టుమార్టంతో తీసుకొచ్చి బుధవారం దహనక్రియలు చేశామని, ఇలా ఎవరికి జరగకూడదని తన భార్య కోల్పోయిన బాధను వెలబచ్చుకున్నాడు. ఈ ఆస్పత్రిపై చర్యలు చేపట్టాలని, ఎమ్మెల్యే ఆదిమూలం న్యాయం చేయాలని,అవసరమైతే సీఎం దృష్టికి తీసుకెళ్లాలని. నా పిల్లలకొరకు నా బతుకు జీవనంచూపించాలనిఎమ్మెల్యేకివిజ్ఞప్తి చేశారు.

## నైపుణ్యం వున్న వారికి మెండుగా ఉపాధి అవకాశాలు

- ఖైదీల సంకల్ప-స్కిల్ ట్రైనింగ్ కార్యక్రమంలో కలెక్టర్

## తిరుపతిలో ఆర్పీఎఫ్ డ్రై కాంటీన్ ప్రారంభం

## డిసిహెచ్ఎస్‌గా డాక్టర్ పద్మాంజలి బాధ్యతలు స్వీకరణ

4లో

పారంపర్య వైద్యాన్ని

# ఆధునిక వైద్యంతో సమ్మిళితం చేయాలి

### అంతర్జాతీయ సదస్సులో వక్తల పిలుపు



తిరుపతి విద్య

ఏప్రిల్ 9 ప్రభాతవార్త

పారంపర్య,ఆయుర్వేద వైద్యాన్ని ఆధునిక వైద్యంతో సమ్మిళితం చేయాలని రాయలచెరువు శ్రీ శక్తిపీఠం పీఠాదీశ్వరి శ్రీ రమ్యానంద భారతి స్వామిని పేర్కొన్నారు. ఎస్వీయూ వేదికగా వృక్ష శాస్త్ర విభాగం,పారంపర్య వైద్య మహా సంఘం సంయుక్త ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరగనున్న సాంప్రదాయ వైద్యంపై జరిగే అంతర్జాతీయ సదస్సు ప్రారంభోత్సవం సెనేట్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ భారతదేశంలో వృక్షజాతిలోని ఔషధం గుణాలు వెలికి తీసిన ఘనత ప్రాచీన భారతీయులదనని కొనియాడారు. అలాంటి ఔషధాలను ప్రస్తుత వైద్యంలో సమ్మిళితం చేసి ముందుకు తీసుకెళ్లవలసిన బాధ్యత వ్యక్తిపై ఉందన్నారు.వేదిక్ వర్సిటీ వీసీ రాణి సదాశివమూర్తి మాట్లాడుతూ ఆయుర్వేద వైద్య విధానాలు మన దేశం మర్చిపోయినా పాశ్చాత్య దేశాలు వాటిని ఆచరిస్తున్నాయన్నారు. ఆయుర్వేద,మంత్ర శాస్త్రం,యజ్ఞ యాగాలు నిర్వహించే సంబంధిత కుటుంబంలో 12వ తరానికి చెందిన వాడిననీ ఆయన గుర్తు చేసుకున్నారు.ఎన్నారై డాక్టర్ కామేశ్వర రావు బద్రీనాథ్ మాట్లాడుతూ ఆధునిక వైద్యం,ప్రాచీన ఆయుర్వేద వైద్యా విధానం అనుసంధానం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. తితిదే అటవీ శాఖ అధికారి సెల్వం మాట్లాడుతూ దాదాపు 2000 ఏళ్ళ క్రిందట వున్న ఆయుర్వేద సంబంధిత గ్రంథాలు ప్రస్తుతం అందుబాటులో లేవని, అడవుల్లో జీవిస్తున్న గిరిజన తెగలకు ఆ వైద్యం గురించి ఇంకా అవగాహన ఉందన్నారు.అడవిలో ప్రతి మొక్క ఆయుర్వేదానికి ఉపయోగపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో స్టేట్ మెడికల్ బోర్డు అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ కృత, త్రేతా,ద్వాపర యుగంలో మనుషులు ఆరోగ్యంగా వుండేవారనీ,కలియుగంలో మనిషికి ఆరోగ్యం, ఆయుష్షు రెండు తగ్గిపోవడం విచారకరమని ఇందుకు ప్రధాన కారణం పారిశ్రామీకరణ,హైబ్రిడ్ ఉత్పత్తులను వాడడమేనని విచారం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య రేణు దీక్షిత్,ఎస్వీయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ పద్మావతి,ఆచార్య కామాక్షి,విభాగ అధిపతి ఆచార్య నాగలక్ష్మీ దేవమ్మ,పారంపర్య వైద్య సంఘం అధ్యక్షులు వేణుగోపాల్రెడ్డి,పుత్తూరు శల్య వైద్యులు చంద్రశేఖర్,బాలకృష్ణ, ఆచార్య విజయ, అధ్యాపకులు వేణు, అంకన్న,రూపేష్,శివాణి వివిధ రాష్ట్రాలకు చెందిన 400 మంది పారంపర్య వైద్యులు, ఎన్నారైలు పాల్గొన్నారు.

# అంతరించి పోతున్న తాబేళ్లు జాతిని కాపాడాలి..

### - జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్



చిల్లకూరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :

అంతరించి పోతున్న సముద్ర తాబేళ్ళు జాతిని రక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది అని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ ఆన్నారు. బుధవారం చిల్లకూరు మండల లోని తాబేళ్ల పిల్లల సంరక్షణ కేంద్రం, శ్రీనివాస సత్రం, గుమ్మళ్ళ దిబ్బ బీచ్‌లోకి జిందాల్ ఫౌండేషన్ వారి ఆధర్వంలో చేపట్టిన ఆలివ్ రిడ్లి సముద్ర తాబేళ్ల గుడ్లను సేకరించి ఉత్పత్తి చేసిన పిల్లలను జిల్లా అటవీ శాఖ అధికారీ వివేక్, జిందాల్ పవర్ లిమిటెడ్ ప్లాంటెడ్ అధినేత శ్రీనివాస రావుతో కలిసి సముద్రంలోకి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ వదిలారు. కలెక్టర్ మాట్లాడుతూ సముద్ర తాబేళ్లను రక్షించే బాధ్యత అటవీ శాఖ అధికారులతో పాటు సంబంధిత ప్రాంత ప్రజల సహకారం ఎంతైనా అవసరం అని అన్నారు. సముద్ర తాబేళ్ల కొన్ని నెలల పాటు వేలకి మీ దూరం ప్రయాణం చేసి తీర ప్రాంతాలకు వచ్చి గుడ్లు పెట్టడం జరుగుతుందని, వాటిని రక్షించి తాబేళ్ల ఉత్పత్తి, పరిరక్షణ కోసం కృషి చేయాలని తెలిపారు. వీటి పరిరక్షణకు ప్రభుత్వం చొరవ తీసుకుని ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారికి తగు సూచనలు ఇస్తోందని , డిపార్ట్మెంట్ వారితో పాటు ఇక్కడ ప్రజలు, మత్స్యకారులు కూడా వీటికి సహకరించాలని తెలిపారు. నవంబర్ నుండి ఫిబ్రవరి వరకు నాలుగు నెలలు వాటి ఉత్పతి కాలం అని వాటి గుడ్లను సేకరించి అవి పొదిగిన తరువాత వాటి పిల్లలను తిరిగి సముద్రంలోకి వదిలేలా అటవీ అధికారులు చర్యలు తీసుకుంటున్నారని అలాగే వారికి సహకారం అందిస్తున్న ఎన్ జి ఓ లు,మరియు జిందాల్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీనివాస సత్రం, గుమ్మళ్ళు దిబ్బ బీచ్ లు రెండు సుందరమైనవి అని పర్యాటక ప్రాంతాలకు అనుకూలమైనవి అన్నారు. రెండు బీచ్ లో ప్లాస్టిక్ వాడకంను నివారించి, పర్యావరణ కు కృషి చేయాలని తెలిపారు. జిల్లా అటవీ శాఖ అధికారి మాట్లాడుతూ శ్రీనివాస సత్రం, గుమ్మళ్ళ దిబ్బ బీచ్ ల వద్ద ప్లాస్టిక్ నివారణ దిశగా కృషి చేస్తూ.. అంతరించి పోతున్న తాబేళ్ల జాతిని కలిసి కట్టుగా కాపాడుద్నా అన్నారు. శ్రీనివాస సత్రం, గుమ్మళ్ళు దిబ్బ బీచ్ లను ప్రపంచ బెస్ట్ తాబేళ్ళు గ్రామం, రిసార్ట్ ప్రాంతంగా మార్చుదామని తెలిపారు. ఇక్కడ ఉన్న తాబేళ్లు 1000 కి.మీలు ప్రయాణించి ఇక్కడి వస్తున్నాయని వీటిని సంరక్షించాల్సిన బాద్యత ఉన్నదని అన్నారు. జిందాల్ పవర్ లిమిటెడ్ ప్లాంటెడ్ అధినేత మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ రహిత దిశగా జిందాల్ ఫౌండేషన్ సంస్థ తరపున కృషి చేస్తున్నామని అన్నారు. ఫిషర్ మెన్ కమిటీల వారికి చేదోడుగా ఉంటూ అలాగే ప్రకృతిని పరిరక్షించేందుకు జిందాల్ పవర్ సంస్థ ద్వారా కార్పొరేట్ సామాజిక బాద్యత క్రింద సహకారం అందించడం జరుగుతోందని అన్నారు. జిందాల్ పవర్ అద్వర్యంలో 10 వేల గుడ్లను సేకరించి వాటిని సురక్షితంగా పరిరక్షిస్తున్నామని దశలవారీగా ఇప్పటి వరకు 3500 పిల్లలను వదలడం జరిగిందని, బుధవారం 500 తాబేలు పిల్లలను జిల్లా కలెక్టర్ వదలడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడిపి మండల అధ్యక్షుడు వెంకటేశ్వర రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాసులు, ఫారెస్ట్ రేంజ్ అధికారీ వివేకా ఆనంద్, గ్రామ సర్పంచ్ ఎన్నికలు సుబ్రహ్మణ్యం, నాయకులు కోట సతీష్, భక్తాన్ని రామయ్య, మేకల వెంకయ్య, కోలం సుబ్రహ్మణ్యం, నాగూర్ బాబు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం ఉద్యమంలా చేపట్టాలి

**సదుం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త** మండలంలో ప్రకృతి వ్యవసాయాన్ని ఉద్యమంలో చేపట్టాలని డీఎంఎంటి శ్రీదేవి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మండల స్థాయి కన్వర్జెన్సీలో ఆమె మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. భూసార పరిరక్షణ మానవాళి ఆరోగ్యాన్ని కాపాడడానికి సేంద్రియ ఎరువుల వాడకంతో సాగు చేయాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయం వల్ల ఆరోగ్యం చాలా బాగుంటుందని కెమికల్ ఎక్కువ వాడటం వల్ల భూమి బండ పారిపోతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హరిబాబు ఏటీఎం హరిప్రసాద్, వ్యవసాయ అధికారులు మాధవి ఫైజునిషా, సిఆర్పిలు, ఆర్ఎస్కే సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## నేడు ఎంపీ మిధున్ రెడ్డి పర్యటన

**సదుం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**

రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి గురువారం సదుం ఎంపిడిఓ కార్యాలయములో గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నారు. సమస్యలు ఉన్న ప్రజలు మండల పరిషత్ కార్యాలయంకు వచ్చి అర్జీలు ఇవ్వచ్చునని జడ్పిటిసి సోమశేఖర్ రెడ్డి తెలిపారు. సదుం మండల పరిధిలోని సర్పంచ్లు, ఎంపిటిసిలు, కో ఆప్షన్ సభ్యులు, వాటర్ షెడ్ కమిటీ చైర్మన్ మరియు కమిటీ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ మండల స్థాయి నాయకులు ఎంపిడిఓ కార్యాలయానికి చేరుకోవాలిసినదిగా ఆయన కోరారు.

## అరగొండ అపోలో ఆస్పత్రిచే 125 మంది ఉచిత వైద్యపరీక్షలు

***తవణంపల్లె, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:*** మండలంలోని అరగొండ అపోలో ఆస్ప త్రిలో బుధవారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరం ద్వారా 125 మందికి ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించారు. ఆస్పత్రి జనరల్ మేనేజర్ డాక్టర్ వినోద్, అడ్మినిస్ట్రేటర్ చంద్రశేఖర్‌రెడ్డిల ఆధ్వర్యంలో అపోలో ఆస్పత్రికి చెందిన గైనకాలజిస్ట్ డాక్టర్ కీర్తనచే గర్భిణీ స్త్రీల కాన్పులు, స్త్రీలలో కిడ్నీలకు, మూత్రాశయమునకు సంభందించిన అన్ని రకాల వ్యాధులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. ఈమేరకు 10 మంది రోగులను శస్త్ర చికిత్సల నిమిత్తం ఎంపిక చేసినట్లు డాక్టర్ వినోద్ ఏఓ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఉచితంగా ఆపరేషన్‌లు నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి పీఆర్ఓ, కమ్రుద్దీన్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## గర్భవతులు పౌష్టికాహారం తీసుకోవాలి



**ఐరాల, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**

తల్లి బిడ్డ సురక్షితంగా వుండాలంటే గర్భవతులు పౌష్టికాహారం తీసుకోవాలని ఐరాల ఐసీడీఎస్ సీడీపీఓ జి.నిర్మల అన్నారు. బుధవారం మండలంలోని పాతపాళ్యం అంగన్‌వాడీ కేంద్రంలో ఈనెల 8 నుండి 22వ తేదీ వరకు జరుగుతున్న పౌష్టికాహార వారోత్సవాల్లో ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళ గర్భవతి అయిన నాటి నుండి ప్రసవమయిన వెయ్యి రోజుల వరకు తల్లి తీసుకునే ఆహారం, అలవాట్ల మీద బిడ్డ జీవితం అధారపడి వుంటుందని తెలిపారు. కావున గర్భిణీలు పౌష్టాకాహారం తీసుకోవాలని, బిడ్డ జన్మించిన వెంటనే తల్లి ముర్రపాలు పట్టించాలని, బిడ్డ ఏడు నెలల నుండి తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం అందించాలని తెలిపారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పాలు, గుడ్లు బాలామృతం, తప్పనిసరిగా అందించాలని సీడీపీఓ నిర్మల సూచించారు. ఇదిలా వుండగా పౌష్టికాహార వారోత్సవాల గోడపత్రికను బుధవారం ఐరాల పర్యటన సందర భంగా ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్‌రావు, ఎమ్మెల్యే మురళీమోహన్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్, మంజుల, సర్పంచ్ లోకేష్ కార్యదర్శి ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓ తీరుపై సభ్యుల ఆగ్రహం

***పలమనేరు, ఏప్రిల్ 09, ప్రభాతవార్త:*** పలమనేరు మండలంలో బుధవారం జరిగిన సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. ఎంపిడిఓ పనితీరుపై ఆగ్రహించిన సభ్యులు సభను వాయిదా వేశారు. స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో ఎం.పి.పి రోజా అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ మేరకు సర్పంచ్ విశ్వనాథ్ సమావేశం ప్రారంభంలో గత నెల సర్వసభ్య సమావేశంలో తమకు అభివృద్ధి పనులపై ప్రశ్నించగా సమాధానం లేకపోవడంతో సభను వాయిదా వేయడం జరిగిందని, అయితే ఎంపిడిఓ ఖాధర్ బాషా సర్వసభ్య సమావేశం బహిష్కరించామని రికార్డులలో నమోదు చేయడం సరికాదని, ప్రజల ప్రతినిధుల పర్యవేక్షణ లేకనే అభివృద్ధి పనులను చేపడుతున్నారని, దీనిపై సంబంధిత శాఖ అధికారులను ప్రశ్నిస్తే నిర్లక్ష్యమైన సమాధానం ఇవ్వడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపిడిఓ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆయన తీరు మారేంత వరకు తమ ప్రశ్నలకు సమాదానం తెలిపేంత వరకు సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేయాలని అధ్యక్షులను కోరి సభ నుండి సభ్యులు వెళ్లడం జరిగింది.

## సమాజ సేవకు ప్రతి ఒక్కరు కృషి చేయాడి-ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

***పలమనేరు, ఏప్రిల్ 09, ప్రభాతవార్త:***



సమాజ సేవకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే అమరనాథరెడ్డి సూచించారు. పలమనేరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం బెంగళూరుకు చెందిన రైజ్ బయోనిక్స్, పలమనేరు హెల్పింగ్ హాండ్స్, జాయినింగ్ ద డాట్స్ వారి సహకారంతో ఉచితంగా ప్రత్యేక ప్రతిభావంతులకు కృత్రిమ అవయవాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే 27 మంది లబ్ధి దారులకు కృత్రిమ అవయవాల వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవా దృక్పదంతో ప్రజలకు వారి వంతు సేవలను అందించాలని తెలిపారు. అంగవైకల్యం నుండి బాధితులను బయటకు తీసుకురావడానికి కృషి చేసిన రైజ్ బయోనిక్స్ సిఈఓ అరుణ్, జాయినింగ్ ద డాట్స్ నిర్వాహకులు ధనంజయ, శ్రీపురం సీతారామయ్య, పలమనేరు హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు శివ, జ్ఞానేష్, శక్తి, లోకేష్ లను ఆయన అభినందించారు.

## వన్‌టౌన్ ఇన్స్‌పెక్టర్‌గా మహేశ్వర్



**చిత్తూరు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**
చిత్తూరు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్‌గా బుధవారం మహేశ్వర్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధుల నిర్వహిస్తున్న ఇన్స్‌పెక్టర్ జయరామయ్యను విఆర్‌కు తరలిస్తూ ఆ స్థానంలో నగరి ఇన్స్‌పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న మహేశ్వర్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ మేరకు బుధవారం చిత్తూరు వన్‌టౌన్ ఇన్స్‌పెక్టర్‌గా మహేశ్వర్ బాధ్యతలు స్వీకరించారు.

## ప్రభుత్వ స్థలం ఆక్రమిస్తే కఠిన చర్యలు



***పాలసముద్రం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:*** ప్రభుత్వ స్థలాలను ఎవరైనా ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసిల్దారు అరుణ కుమారి హెచ్చరించారు. తహసిల్దారు బుధవారం సిబ్బందితో కలిసి తిరుమలరాజపురం రోడ్డు ప్రక్కన ఆక్రమణకు గురైన స్థలంను పరిశీలించి ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ఆక్రమణలను తొలగించారు. ఆమె మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఒక వ్యక్తి తిరుమలరాజపురం రోడ్డు ప్రక్కన సర్వేనెం.66లో 1.08 ఎకరాల భూమిని కొనుగోలు చేశాడని, ఆపై తన స్థలానికి ప్రక్కనే వున్న కొంత ప్రభుత్వ స్థలంను ఆక్రమించుకుని ఫెన్సింగ్ ఏర్పాటు చేశాడు. తహసిల్దారు బుధవారం సిబ్బందితో అక్కడికి వెళ్ళి ఆక్రమణ భూమిలో వేసిన ఫెన్సింగ్‌ను, షెడ్డును సిబ్బంది తొలగించారు. ఈ కార్యక్రమంలో డిటి రిషివర్మ, ఎంఆర్ఐ శ్రీదేవి, సర్వేయర్ గణేష్, విఆర్ఓలు రమణయ్య, శ్రీనివాసులు, తంగరాజు, రమేష్‌నాయుడు, సర్వేయర్లు సోమశేఖర్, విఆర్ఎలు వెంకటేశు, శంకర్, పయణి, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## యువత ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి

– ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం



***కుప్పం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త*** సిఎం చంద్రబాబు నాయుడు చొరవతో కుప్పంలో యువతకు కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం కోరారు. బుధవారం వన్ఎంవన్‌బి సంస్థ ద్వారా స్థానిక ఆదిత్య బిర్లా గ్రూప్ పరిశ్రమలో ఇంటర్న్‌షిప్ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లు, మెమెంటోలను ప్రదానం చేశారు. పిఎస్ఎం మాట్లాడుతూ కుప్పం ప్రాంతంలో యువతకు 30-40వేల దాకా ఉద్యోగావకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కడ), వన్ఎంవన్‌బి సంస్థల అధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన మెగా జాబ్‌మేళాకు విశేష స్పందన లభించిందన్నారు. దాదాపు నాలుగు వందలమంది దాకా ఉద్యోగాల్లో చేరారన్నారు. ముమ్ముందు కూడా నిరుద్యోగ యువత సౌకర్యార్థం మరిన్ని జాబ్‌మేళాలను వివిధ సంస్థల ద్వారా కుప్పంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి డా॥ బిఆర్ సురేష్‌బాబు, ఐటిడిపి రాష్ట్ర నేత వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## 2.84లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**కుప్పం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**



వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన ఆర్థిక సాయాన్ని ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నంలు చెక్కుల రూపంలో పంపిణీ చేశారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. కంగుంది పంచాయతీ రాములగుట్టచేనుకు చెందిన కదిరివేలుకు 1.53లక్షలు, తిర్లావానిబండకు చెందిన ఆనంద్‌కు రూ 53వేలు, షాహీపురంకు చెందిన చాందినికి రూ 78వేల వంతున చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పేదల ఆరోగ్యం పట్ల సిఎం చంద్రబాబునాయుడు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారన్నారు. మండల టిడిపి అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, నేతలు మహేంద్ర, ఎవి రవి, సర్పంచ్ ధనశేఖర్, మాజీ సర్పంచ్ లోకేష్, వైస్ సర్పంచ్ తిరుపతి, నేతలు షరీఫ్, బగ్గిడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల కో ఆప్షన్ సభ్యులు సైపుల్లా కుమారుడిని ఆశీర్వదించిన మాజీ మంత్రి

**కల్లూరు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**



పులిచెర్ల మండలం కొత్తపేటకు చెందిన మండల కో ఆప్షన్ సభ్యులు సైపుల్లా కుమారుడి వివాహం ఇటీవల జరిగింది. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి బుధవారం సైపుల్లా స్వగృహానికి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. పులిచెర్ల మండలంలోని పలు వురువైసిపి నాయకు లుకార్యకర్తలుపెద్దిరెడ్డిరామచంద్రా రెడ్డిని కలిశారు.

## కర్ణాటక మద్యం దుకాణాలతో నష్టపోతున్నాం

**వి.కోట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త** వి.కోట మండల సరిహద్దుల్లోనే కర్ణాటక మద్యం దుకాణాలు ఉండడంతో తాము తీవ్రంగా నష్టపోతున్నట్లు మద్యం దుకాణదారులు, తెదేపా నేతలు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రకు వివరించారు. ఈ మేరకు మంత్రికి వినతిపత్రాన్ని సైతం అందించారు. కర్ణాటక మద్యాన్ని ఆంధ్రకు యధేచ్ఛగా తరలిస్తున్నారని అయితే ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని వాపోయారు. దీంతో తమకు తీరని నష్టం కలుగుతోందన్నారు. కర్ణాటకలో తక్కువ ధరలకే మద్యం లభిస్తుండడం కూడా ఇందుకు కారణమని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారని సమాచారం. దీనిపై మంత్రి స్పందించి తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మంత్రిని కలిసిన వారిలో మండల టిడిపి అధ్యక్షుడు రంగనాథ్, రాంబాబు, ధీరజ్, నాగరాజు, విశ్వనాథరెడ్డి ఉన్నారు.



## కలసికట్టుగా పనిచేసి ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లో తీసుకెళ్లాలి

– ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్



***శాంతిపురం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త*** పార్టీ నేతలు, కార్యకర్తలు కలసికట్టుగా పనిచేసి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లో తీసుకెళ్లాలని ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్ సూచించారు. బుధవారం స్థానిక తెదేపా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. పక్కా ఇళ్లు, గోకులం షెడ్లు అర్హులందరికీ మంజూరయ్యేలా సిఎం చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకుంటారన్నారు. అనంతరం 23 పంచాయతీలకు సంబంధించి తెదేపా సభ్యత్వ కార్డులను పంపిణీ చేశారు. మండలంలో మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలని నేతలను ఆదేశించారు. మండల పార్టీ అధ్యక్షుడు విశ్వనాథనాయుడు, సర్పంచ్ జనార్ధనరెడ్డి, నేతలు ఉదయ్‌కుమార్, మణి, చంద్ర, ఎల్.జయరాంరెడ్డి, రమేష్, ఉమాపతి, బాలు, గోపాల్, శివ, మంజునాథరెడ్డి, మునేగౌడు, నాగరాజు, సర్పంచ్ బాలకృష్ణ, సుగుణమ్మ, శ్యామల, సరిత, పొలారాణి పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు క్రీడా సామాగ్రి వితరణ

**సదుం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త** సదుం మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చింతపర్తి వారి పల్లి మరియు పిడుగోవుల వారి పల్లి పాఠశాలలకు పదివేల రూపాయలు విలువ చేసే క్రీడ సామాగ్రిని ఏబిసి వాలంటరీ ఆర్గనైజేషన్ నిర్వాహకురాలు సుమలత (అమెరికా) అందజేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ ప్రదీప్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాలలో పిల్లల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సదుం మండల విద్యాశాఖాధికారి సిద్ధరామయ్య మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు క్రీడలు కూడా చాలా అవసరమని తెలియజేశారు. అలాగే క్రీడ సామాగ్రిని అందజేసినటువంటి ఆర్గనైజేషన్ను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి హరి దామోదర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు మోహన్ రెడ్డి, కిషోర్ కుమార్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి

**సదుం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త** గర్భవతులు ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని చెరుకువారిపల్లె పిహెచ్చి వైద్యాధికారి గిరీష అన్నారు. బుధవారం ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భవతులను డాక్టర్ గిరీశా చెరుకు వారి పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షించారు. ప్రతి నెల ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగునని ఇందులో బాగంగా ప్రతి గర్భవతి కాన్పు సమయము లోపు కనీసం 4 సార్లు డాక్టర్ వద్ద పరీక్షలు జరుపుకోవాల చెప్పారు. బీపీ, షుగర్, థైరాయిడ్, రక్తహీనత వంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గిరీశా మాట్లాడుతూ ప్రతి గర్భవతి అన్ని ఆరోగ్య పరీక్షలు జరుపుకొని అంగన్వాడీ కేంద్రాలు యందు ఇచ్చే అదనపు పోషకాహారం తీసుకొనవలెననీ చెప్పారు. దీని ద్వారా రక్త హీనత నివారణ పొందవచ్చు యని తెలిపారు. ప్రమాదకరం అయిన గర్భవతులను గుర్తించి వారిని ఉన్నత స్థాయి కలిగిన హాస్పిటల్‌కు రిఫర్ చేయడం జరుగుతుంది అని జన్మ నిస్తూ ఏ తల్లి ఏ శిశువు చనిపోకూడదనీ తెలిపారు. సుఖప్రసవం కొరకు ప్రతి గర్భవతి కాన్పు కోసం ప్రభుత్వ హాస్టల్స్ వెళ్ళాలని తెలిపారు. ఆరోగ్య పర్యవేక్షణ సిబ్బంది శిఖామణి, ల్యాబ్ టెక్నీషియన్ గీత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## సచివాలయాల్లో మెరుగైన సేవలు అందించాలి

ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**



వార్డు సచివాలయాల్లో ఉద్యోగులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ ఆదేశించారు. బుధవారం కుప్పం పట్టణంలోని మూడవ సచివాలయంలో ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా సచివాలయ ఉద్యోగుల హాజరు, పనితీరుపై ఆరా తీశారు. ఉద్యోగులు సకాలంలో విధులకు హాజరై ప్రజలకు ఇబ్బంది లేకుండా వారి సమస్యల పరిష్కారంకు చొరవ చూపాలన్నారు. ఆధార్ బయోమెట్రిక్ గురించి ఆరా తీశారు. మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని సామగుట్టపల్లిలో ఉన్న ఆధార్ నమోదు యంత్రాలను ప్రజల సౌకర్యార్థం కొన్నాళ్లు కుప్పం పట్టణంలో ఏర్పాటుచేసేలా చూడాలని ప్రభుత్వ విప్‌ను కోరారు. దీనిపై ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఆధార్ బయోమెట్రిక్ ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈసందర్భంగా స్థానిక అన్న క్యాంటీన్‌లో సైతం ఆకస్మిక తనిఖీని నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, కార్పొరేషన్ డైరెక్టర్ వేణుగోపాల్, కౌన్సిలర్లు సోమశేఖర్, సురేష్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు జాకీర్, జనసేన నరేష్, మహిళా నేత తిరుమగళ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే కాన్పులు శ్రేయోదాయకం

**చౌడేపల్లి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**



ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులు శ్రేయోదాయకమని వైద్యాధికారి పవన్‌కుమార్ అన్నారు. ప్రధాన మంత్రి సురక్షిత్ మాతృత్వ అభయాన్‌లో భాగంగా మండలంలోని ప్రమాదకర పరిస్థితుల్లో వున్న 60మంది గర్భవతులను పరీక్షించారు. తల్లీబిడ్డల సురక్షిత ప్రసవానికి, సంపూర్ణ ఆరోగ్యానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం వారికి మందులు పంపిణీ చేసారు. సిహెచ్ఓ పార్వతమ్మ, పిహెచ్ఎన్ కృష్ణవేణి, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు వెలుగు కార్యాలయంలో జాబ్‌మేళా

**చౌడేపల్లి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

ఈనెల 10న స్థానిక వెలుగు కార్యాలయంలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఎపిఎం సుబ్రమణ్యం మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సీడాఫ్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరిగే మేళాలో టెన్త్‌పాసు, డిగ్రీపూర్తి చేసిన వారు ఐటిఐ, డిప్లొమా చదివిన యువతీ, యువకులు అర్హులన్నారు. అదే విధంగా 18-30సంవత్సరాల మధ్య వయస్కులై వుండాలన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన తెదేపా సీనియర్ నాయకులు

**పూతలపట్టు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం పక్కన ఉద్యోగస్తులను, వ్యాపారస్తులను ప్రజలను దృష్టిలో ఉంచుకుని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గుంటూరు మురళి చలివేంద్రం ఏర్పాటు చేశారు. అక్కడ ఉన్న ప్రజలకు మజ్జిగ సరఫరా చేయడమే కాకుండా వేసవిలో ప్రజలు ఏ విధంగా జాగ్రత్తలు తీసుకో వాలో వారికి తెలియపరిచారు. ఎంపీడీవో నాగరాజా ఈవోపీఆర్డి శ్రీనివాసులు పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు కనీస సౌకర్యం కల్పించాలి

**పూతలపట్టు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలకు ఈ వేసవిలో మంచినీటి సౌకర్యం, మజ్జిగ ఓ ఆర్ ఎస్ పాకెట్స్ సరఫరా చేయాలని ఉపాధి కూలీలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మండల ఏపీవో ఇందు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్‌లు దీనిపైన స్పందించి కూలీల కనీస సౌకర్యాన్ని వారికి అందుబాటులో ఉండేలా చూడాలని ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్న కూలీలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఉచితంగా నోటు బుక్స్, టెక్ట్స్ బుక్స్ పంపిణీ

**పూతలపట్టు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**



పూతలపట్టు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్, టెస్ట్ బుక్స్ ప్రభుత్వం ఉచితంగా అందించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ వి. రమేష్ ఆధ్వర్యంలో విద్యార్థినివిద్యార్థులకుఅందజేశారు. ఈ అధ్యాపకులు జీవిసత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతులకు వ్యవసాయంపై అవగాహన సదస్సు

**పూతలపట్టు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**



ప్రకృతి వ్యవసాయం వార్షిక కార్యచరణ ప్రణాళికపై మండల స్థాయి సమన్వయ సమావేశం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ అధికారి కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, వెలుగు సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులు రాష్ట్రస్థాయి రైతు సాధికార సంస్థ చంద్రశేఖర్, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వాసుఈ వార్షిక ప్రణాళికను విశ్లేషించి చెప్పారు. ప్రకృతి వ్యవసాయం పై వ్యవసాయ ఎంఏఓ మాట్లాడుతూ రైతుల ఎక్కువగా రసాయని ఎరువులు వాడడం ద్వారా కూరగాయలు భూమి కలుషితం అవడం వలన ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని అన్నారు. ప్రకృతి వ్యవసాయంలో పండించిన ఉత్పత్తులను ఆహారంగా తీసుకోవడం వలన ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు. పిఎండిఎస్ పద్ధతిలో 25 నుండి 32 రాల విత్తనాలు వేయడం వలన కలిగే లాభాల గురించి సంఘంలోని ప్రతి మహిళ 365 రోజులు పెరటి తోటలు వేసుకోవాలని మాస్టర్ ట్రైనర్ రాజా ప్రతాప్ తెలియజేశారు కేపీ ఉద్దేశం కేపీ ఏపీ మహిళా సంఘాలతో ఏ విధంగా చేసుకోవాలని యూనిట్ ఇన్చార్జి సరిత వివరించారు. విత్తన గుళికలు ఏ విధంగా తయారు చేసుకోవాలి అని డిఎంఎంటి ధనలక్ష్మి తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు ఎక్కువ విస్తీర్ణంలో ప్రకృతి వ్యవసాయం చేసే విధంగా వ్యవసాయ శాఖ అధికారి మధురవాణి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

–ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే మురళీమోహన్‌లు



***ఐరాల, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:*** గ్రామీణ ప్రాంతాల ప్రజల అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని చిత్తూరు దగ్గుమళ్ల ప్రసాదర్‌రావు, పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్‌లు అన్నారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ నిధులతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఎంపీ, ఎమ్మెల్యేలు ప్రారంభోత్సవం చేశారు. ఈమేరకు గుండ్లపల్లె గ్రామపంచాయతీ వెంకటాపురం ఎస్సీవాడ, శ్రీరామతీర్థం సేవాశ్రమం, పేయన్నగారిపల్లె ఎస్సీవాడ, జి.గొల్లపల్లె బస్టాప్ వరకు నిర్మించిన సీసీ రోడ్లు, పేరయ్యగారిపల్లె అంగన్‌వాడీ కేంద్రం కాంపౌండ్‌వాల్ నిర్మాణంకు శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు సీఆర్‌రాజన్, ప్రధాన కార్యదర్శి కోదండయాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు గిరిధర్‌బాబు, మాజీ జడ్పీటీసీ ఎం.లత, పార్టీ మహిళా నాయకురాలు చందన స్రవంతి, జనసేన మండల అధ్యక్షుడు పురుషోత్తం, ఎంపీడీఓ ధనలక్ష్మీ, తమశీల్దార్ మహేస్‌కుమార్, పలువురు నాయకులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యను తమ దృష్టికి తీసుకురండి..!




***చంద్రగిరి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:*** వేసవిలో మంచి నీటి సమస్య తలెత్తితే తమ దృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తామని ఎంపిపి మావిళిరెడ్డి గారి హేమేంద్ర కుమార్ రెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఎంపిపి మాట్లాడుతూ మండలంలో ఏ పంచాయతీలోనైనా మంచినీటికి సమస్యతలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మండల పరిషత్ నిధుల ద్వారా నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి వెంకటరత్నం, జడ్పీటిసి చిల్లకూరి యుగంధర్ రెడ్డి, తహశీల్దార్ శివరామసుబ్బయ్య, ఎంపిడిఓ ఇన్‌చార్జ్ వెంకటరత్నం, సర్పంచ్‌లు ముద్దికుప్పం రూపరామమూర్తి, అగరాల భాస్కర్ రెడ్డి, ఎంపిటిసిలు బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, రాజులగారి సుజాత, అజీజానస్రత్‌బహార్, కొత్తపాటి సింధు, మించల అశ్విణీ ప్రవీణ్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.

## మహిళల సంపూర్ణ మద్దతుతో పులివర్తి నాని ఘన విజయం

ఎంఎల్ఏ సతీమణి పులివర్తి సుధారెడ్డి

**చంద్రగిరి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**



చంద్రగిరి నియోజకవర్గంలో మహిళల సంపూర్ణ మద్దతుతో పులివర్తి నాని ఘనవిజయం సాధించినట్లు ఎంఎల్ఏ సతీమణి పులివర్తి సుధారెడ్డి తెలిపారు. చంద్రగిరి పాతపేట, ఎం.కొంగరవారిపల్లిలో బుధవారం ఆమె మహిళలతో ముఖాముఖీ కార్యక్రమం నిర్వహించారు. పాతిక సంవత్సరాల టిడిపి పరాజయాలకు మహిళలు మంగళం పలికి అత్యంత భారీ మెజార్టీతో టిడిపిని గెలిపించడం పట్ల ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, మహిళలకు ప్రభుత్వం నుండి లభిస్తున్న ప్రోత్సాహకాలు, స్వయం కృషితో జీవించడానికి చిన్న తరహా పరిశ్రమలు, టైలరింగ్, అల్లికలు, డ్రైవింగ్, సెల్‌ఫోన్ సర్వీస్ వంటి వాటికి ఉచితంగా శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి సింగు సుధ, టిడిపి మండల అధ్యక్షుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు, టిడిపి టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్‌భాషా, మండల ప్రధాన కార్యదర్శి కొండూరు ప్రవీణ్ రాయల్, తుడా మాజీ డైరెక్టర్ ఏజి పల్లి బాల, టిడిపి మండల ఉపాధ్యక్షుడు కడియాల రవితేజ యాదవ్, సక్కూర్ ధనంజయ రెడ్డి, మల్లికమ్మ, నాయుడమ్మ, మంగాపురం లోకేశ్వరి భాస్కర్ రాయల్, చెరుకూరి లీలాకృష్ణ, పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం



***తిరుపతిరూరల్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:*** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని...ప్రజా ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తిరుపతిరూరల్ సి.ఐ. చిన గోవిందు తెలిపారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు తిరుపతిరూరల్ మల్లంగుంట గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకటాద్రి అపార్టుమెంట్ పరిసర ప్రాంతాలలో స్థానికుల సహకారంతో ఓపెన్ బ్రోజింగ్ క్లీనింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. అపార్టుమెంట్ పరిసర ప్రాంతాలను పోలీసులు, స్థానికులు కలిసి ముళ్ల చెట్లను తొలగించారు.

## పైలెట్ ప్రాజెక్టు కింద గాంధీపురం స్మశానం ఆధునీకరణ

-బాలాజీ వ్యర్థాలపై కాలుష్య నియంత్రణ మండలికి ఫిర్యాదు

-మండల అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే పులివర్తి నాని సమీక్ష



***తిరుపతిరూరల్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:*** పైలెట్ ప్రాజెక్టు కింద గాంధీపురం స్మశాన వాటికను ఆధునీకరణ చేస్తామని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని స్పష్టం చేసారు. మదర్ డైరీ (బాలాజీ డైరీ) వ్యర్థాలతో కలుషితమైన నీటిని తాగి పశువులు మరణించాయనే ఫిర్యాదులు అందాయని, కాలుష్య నియంత్రణ మండలికి ఫిర్యాదు చేసి, సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. బుధవారం తిరుపతిరూరల్ ఎంపిడిఓ కార్యాలయంలో అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో చర్చించారు. అభివృద్ధి పనులు ఎన్ని మంజూరైనాయి, ఇంకా ఎన్ని పనులు చేయాల్సి ఉంది తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. మండలంలో ఒకరికి మాత్రమే బి.సి.కార్పొరేషన్ ఋణాలు ఇచ్చినట్లు ఎమ్మెల్యే దృష్టికి అధికారులు తీసుకొచ్చారు. బి.సి, కార్పొరేషన్ ఋణాలకు సంబంధించి బ్యాంకు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, అర్హులకు సబ్సిడీ ఋణాలు అందేలా కృషి చేస్తానని తెలిపారు. డిఎల్‌పివో సురేష్ నాయుడు, ఎంపిడిఓ రామచంద్ర, టిడిపి మండల అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి, అలిమినేని మధు, కత్తి సుధాకర్, గణపతినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాసపురంలో ప్రొహిబిషన్ సర్వే నెంబర్లకు విముక్తి కల్పించండి



***తిరుపతిరూరల్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:*** తిరుపతి రూరల్ శ్రీనివాసపురం గ్రామ పంచాయతీ పరిధిలో నిషే ధిత జాబితాలో ఉన్న 240,241,242 సర్వే నెంబర్లకు విముక్తి కల్పించి, రిజిస్ట్రేషన్‌కు అవకాశం కల్పించాలని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కోరారు. ఎమ్మెల్యే నాని బుధవారం తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్‌ను కలిసి నిషేధిత జాబితలో వున్న సర్వేనెంబర్లపై విన్నవించారు. దీనిపై ఆర్డిఓ రామ్మోహన్ స్పందిస్తూ వీలైనంతవరకు నిషేధిత జాబితా నుండి విముక్తి కల్పించటానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతిరూరల్ టిడిపి అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి, అలిమినేని మధు, శ్రీనివాసపురం ఉప సర్పంచ్ సునీల్ చౌదరి, ఎంపిటిసి సభ్యులు రఘు, సుధాకర్ రెడ్డి, మునిరత్నం నాయుడుపాల్గొన్నారు.

## విద్యార్థులు తల్లితండ్రులను గౌరవించాలి
### ఎమ్మెల్యే భానుప్రకాశ్




**పుత్తూరు, ఏప్రిల్ 9 ప్రభాత వార్త:** విద్యార్థులు తల్లితండ్రు లను, గురువులను గౌరవించాలని ఎమ్మెల్యే గాలి భానుప్ర కాశ్ అన్నారు. బుధవారం పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో జరిగిన 42వ కాలేజీ వార్షికోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జీవితంలో కాలేజీ జీవితం విద్యార్థులకు ప్రత్యేకమైనదని తెలిపారు. క్రమశిక్షణతో విద్యార్థులు విద్యనభ్యసించాలని సూచించారు. కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ బి.చంద్రమౌళి మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో కాలేజీ పురోభివృద్ధికి కృషి చేస్తామన్నారు. వార్షికోత్సవం సందర్భంగా కాలేజీని రంగురంగుల పువ్వులు, బెలూన్లలో సుందరంగా అలంకరించారు. విద్యార్థినీ, విద్యార్థులు ఆధునిక, సంప్రదాయ వస్త్రాలతో కనువిందు చేశారు. అనంతరం వివిధ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు ఎమ్మెల్యే బహుమతులు అందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి.కోటేశ్వరయ్య, అధ్యాపకులు వి.వీరయ్య, డాక్టర్ పి.సుజన, టి.నరసింహులు, డాక్టర్ వెంకటకృష్ణయ్య, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ ఆర్.బి.వాణిశ్రీ, డాక్టర్ ఎ.దేవకి తదితర అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## గోకులం షెడ్లపై సర్పంచ్‌లు, ఎంపిటిసిలకు సమాచారం లేదా?
### -మండల సమావేశంలో సభ్యులు ధ్వజం

**తొట్టంబేడు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త** మండలంలో గోవుల సంరక్షణకు ప్రభుత్వం మంజూరు చేసిన గోకులం షెడ్లపై కనీసం సర్పంచ్‌లు, ఎంపిటిసిలకు సమాచారం కూడా ఇవ్వరా? అసలు షెడ్లు అనుమతికి ఏపత్రాలు కావాలి అసలు వాటిని తీసుకుంటున్నారా?లేదా? అంటూ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పశుసంవర్ధకశాఖ అధికారులపై మండిపడ్డారు. బుధవారం మండలపరిషత్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ఎంపిపి ఉన్నం నిర్మల, జడ్పీటిసి అర్చనాదేవి, వైస్ ఎంపిపిలు కన్నలిమల్లికమ్మ, గెరటారెడ్డి, ఎంపిడిఓ సురేంద్రనాథ్, తహశీల్దార్ మధుసూధనరావు, కోఆప్షన్ సభ్యుడు ప్రేమ్‌కుమార్, సూపరింటెండెంట్ మధుసూధన్‌లు విచ్చేశారు. మండలంలో రెండు విడతల్లో అసలు ఎన్ని గోకులం షెడ్లు మంజూరయ్యాయని కోరగా తొలివిడతలో 10, రెండో విడతలో 33 మంజూరైనట్లు తెలిపారు. అయితే ఈనిర్మాణాలు చేపట్టడంలో కావాల్సిన పశువైద్యాధికారి సర్టిఫికెట్టు, షెడ్లు ఏర్పాటుకు కొలతలు, పశువులకు ఉన్న ట్యాగ్, పంచాయతీ కార్యదర్శి ఒకే అంటేనే పంచాయతీల సర్పంచ్‌ల అనుమతితో షెడ్లు ఏర్పాటు చేస్తామన్నారు. అయితే షెడ్ల ఏర్పాటులో సర్పంచ్‌ల సంతకాలు పోర్జరీ చేశారంటూ పలువురు సర్పంచ్‌లు ధ్వజమెత్తారు. పెన్నలపాడు సర్పంచ్ విమల మాట్లాడుతూ అసలు తమకు ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాలు ఏమీ తెలియజేయడం లేదని ఇక తాము ప్రజలకు ఏం చెప్తామని అందరి సమక్షంలో అధికారులను నిలదీశారు. సమావేశంలో పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు, విఆర్ఓలు, వైకాపా చిత్తూరు జిల్లా ఉమ్మడి ప్రధాన కార్యదర్శి ఉన్నంవాసుదేవనాయుడు పాల్గొన్నారు.

## పౌష్టికాహార వారోత్సవాలపై అవగాహన

**.తొట్టంబేడు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త** మహిళాభివృద్ధి మరియు శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం పౌష్టికాహార వారోత్సవాలపై ఈనెల 8 నుంచి 22వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని అంగన్‌వాడీ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ శాంతిదుర్గ అన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మొదటి వెయ్యి రోజుల సంరక్షణపై శ్రద్ద వహించడం, లబ్దిదారులు స్వయంగా నమోదు చేసుకునే విధానం ప్రచారం చేయడం సిఎంఎఎం కార్యక్రమం ద్వారా పిల్లల్లో పౌష్టికాహార లోపాన్ని నివారించడం, పిల్లల్లో ఊబకాయాన్ని తగ్గించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంభించడం చేయాలన్నారు. మండలంలోని అన్ని అంగన్‌వాడీశాఖ పాఠశాలల్లో టీచర్లు ఎప్పటికప్పుడు చిన్నారులు ఎత్తు, బరువును చూడాలని అలాగే బాలింతలు, గర్భిణీస్త్రీలకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి ఉన్నం నిర్మల, కన్నలిమల్లికమ్మ, జడ్పీటిసి అర్చనదేవి, ఎంఈవో భారతీ, తహశీల్దార్ మధుసూధనరావు, ఎంపిడిఓ సురేంద్రనాథ్ పలువురు పాల్గొన్నారు.

## ఈనెల 15న మెగా మెడికల్ క్యాంపు

తొట్టంబేడు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త



దివంగతనేత మాజీ మంత్రి, నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత బొజ్జలగోపాల కృష్ణారెడ్డి జయంతి సందర్భంగా ఈనెల 15వ తేదీన ఆయన జయంతి రోజున శ్రీకాళహస్తి-చెన్నై బైపాస్‌రోడ్డులో ఉన్న ఎస్ఎస్ కళ్యాణ మండపంలో మెగా జాబ్‌మేళాను నిర్వహిస్తున్నామని తొట్టంబేడు జడ్పీటిసి అర్చనా దేవి తెలిపారు. మండలంలోని నిరుద్యోగ యువతీయువకులే కాకుండా జిల్లాలోని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## మాజీ సిఎం గారూ..మాట్లాడడం నేర్చుకోండి

.తొట్టంబేడు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

విధి నిర్వహనలో పక్షపాత రహితంగా ఉంటూ, చట్టాన్ని అనుసరించి పై అధికారుల సూచనలతో పనిచేస్తున్న పోలీసు వ్యవస్థలోని బిసిల బట్టలు విప్పుతావా జగన్‌రెడ్డి అని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్‌రావు ప్రశ్నించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాగద్వేషాలకు అతీతంగా విది నిర్వహణలో నిక్కచ్చిగా ఉంటూ చట్టప్రకారం నడుచుకునే రామగిరి ఎస్సై సుధాకర్‌యాదవ్‌ను ఏకవచనంతో సంబోధిస్తూ అత్యంత జుగుస్పాకరంగా మాట్లాడిన జగన్‌రెడ్డి వెంటనే బిసి సమాజానికి క్షమాపణలు చెప్పాలన్నారు. కార్యక్రమంలో మిన్నల్‌రవి, నెమళ్ళూరు బుజ్జి,మునిరాజయాదవ్, కోటచంద్రశేఖర్, సునీల్, భాస్కర్, మణి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## చెల్లూరులో విద్యుత్ వినియోగదారుల సమస్యల వేదిక

.శ్రీకాళహస్తిరూరల్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

తిరుపతి రూరల్ డివిజన్ పాపానాయుడుపేటలోని సెక్షన్‌లోని చెల్లూరు ఎస్ఎస్‌లో వినియోగదారుల పిర్యాదులు మరియు సబ్‌స్టేషన్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి తిరుపతి రూరల్ ఈఈ రెడ్డప్పరెడ్డి, రూరల్ డిఈఈ సుబ్రమణ్యం, ఎఈ వంశీకృష్ణలు హాజరయ్యారు. విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకు ఇలాంటి వినియోగదారుల సదస్సులు ఎంతో ప్రజలకు ఉపయోగపడుతాయని తిరుపతి రూరల్ ఈఈ అన్నారు. సమావేశంలో మనగలపాళెం, మడిబాక, చెల్లూరు, కందాడ, రావిళ్ళవారికండ్రిగ గ్రామాల్లో సమస్యలను ప్రజలు అధికారులకు వివరించి వెంటనే పరిష్కరించాలని కోరారు. సదస్సుల్లో మొత్తం 12 గ్రామాలుతో పాటు ఆరు పంచాయతీలకు సంబందించిన సమస్యలను విన్నవించారు. కార్యక్రమంలో పలువురు వినియోగదారులు పాల్గొన్నారు.

## పుత్తూరులో పౌష్టికాహార పక్షోత్సవాలు



**పుత్తూరు రూరల్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** మొదటి వెయ్యి రోజుల సంరక్షణపై గర్భవతులు, బాలింతలు శ్రద్ద వహించడానికి ఐసీడీఎస్ ప్రాజెక్టు పుత్తూరు పరిధిలోని పుత్తూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్(సీహెచ్‌సీ)లో బుధవారం పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా వెయ్యి రోజుల సంరక్షణ పైన గర్భవతులకు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హిమబిందు గర్భవతులు తీసుకోవలసిన ఆహార పదార్థాలు, పాటించవలసిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీహెచ్‌సీ హెడ్ నర్సు దిల్షాన్, డెంటల్ డాక్టర్ పల్లవి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సంధ్య, గీతాంజలి, అనిత, అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్త్ స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు.

## పేట యుగంధర్‌కు తానా బాలసాహిత్య బహుమతి

వెదురుకుప్పం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :



ప్రతిష్టాత్మక తానా నవలల పోటీలో బాల సాహిత్య విభాగంలో వెదురుకుప్పంకు చెందిన యువ రచయిత పేట యుగంధర్ బహుమతి గెలుచుకున్నారు. తిరుపతి జిల్లా రచయితల సంఘం మరియు వేమన విజ్ఞాన కేంద్రం వారు సంయుక్తంగా బుధవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్కృత విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జివిఎస్. కృష్ణమూర్తి మాట్లాడుతూ పిల్లల్లో పఠనాసక్తిని, పుస్తకాలు చదవడం, పెంపొందించే పిల్లల కోసం రచనలు చేసే రచయితలను ప్రోత్సహించడం కొరకు సన్మానం, బహుమతులను ప్రధానం చేయడం చేపట్టిందన్నారు. 41 రచనలు రాగా అందులో బహుమతికి ఎంపిక చేయడంకు కొరకు మంజులూరి కృష్ణకుమారి, డాక్టర్ భూపాల్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి కుంటోళ్ళ కొట్టం రచయిత ఆర్.సి కృష్ణస్వామిరాజు, మనకు మనుషులు కావాలి రచయిత పాణ్యం దత్త శర్మ, చతుర్ముఖం రచయిత శాఖమూరి శ్రీనివాస్, ఆలీబాబా అయిదుగురు స్నేహితులు రచయిత ఎం. సుగుణరావు, జాను అనే నేను, నా స్నేహితురాళ్లు రచిత పేట యుగంధర్‌లు ఎంపికైనట్లు చెప్పారు. బాలసాహిత్య విభాగంలలో బహుమతి గెలుపొందిన పేట యుగంధర్‌ను దుశాలువతో ఘనంగా సన్మానించి 15 వేల రూపాయలు నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆచార్య గొర్లపాటి దామోదర్ నాయుడు, ఆకుల మల్లేశ్వరరావు, డాక్టర్ మన్నవగంగాధర్ ప్రసాద్,ఏనుగు అంకమ నాయుడు, ఆచార్య సర్వోత్త మరావు, టెంకాయల దామోదర్, ఆర్‌సి.కృష్ణస్వామిరాజు, డాక్టర్ మస్తానమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పల్లికొండేశ్వర స్వామి ఆలయంలో ప్రదోష పూజలు

**నాగలాపురం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** మండలంలోని సురుటుపల్లి గ్రామంలో ప్రదోష క్షేత్రంగా బాసిల్లుతున్న శ్రీ సర్వమంగళ సమేత శ్రీ పల్లికొండేశ్వర స్వామి ఆలయంలో గురువారం సాయంత్రం ప్రదోష పూజలు జరుగుతాయని ఆలయ కార్య నిర్వహణ అధికారి లత తెలిపారు. ఈ సందర్భంగా లత మాట్లాడుతూ సాయంత్రం 4 గంటల నుంచి 6 వరకు ప్రదోష మండపంలో నందీశ్వరునికి, వాల్మీకీశ్వర స్వామికి, మరకదాంబికై అమ్మవారికి ఏక కాలంలో విశేష అలంకారాలు, అభిషేకాలు, మహా హారతి కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ప్రదోష పూజలో పాల్గొనదలచిన వారు రూ.500 చెల్లించి రసీదు పొంది పాల్గొనాలని ఆమె తెలిపారు.

## ఘనంగా అట్లాంటిస్ పాఠశాల వార్షికోత్సవం

తిరుపతి విద్య ఏప్రిల్ 9 ప్రభాత వార్త



స్థానిక కరకంబాడి రోడ్డులోని అట్లాంటిస్ పాఠశాల 4 వ వార్షి కోత్సవాలు మహతి కళామందిరంలో ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ అధ్యక్షులు అనిమిని రవి నాయుడు,తిరుపతి పార్లమెంట్ సభ్యులు గురుమూర్తి చిన్నారి లు కి పట్ట భద్రులకు పట్టాలు అంద జేసి అభినందించారు.గురుమూర్తి మాట్లాడుతూ ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహించడంలో అట్లాంటిస్ పాఠశాల యాజమాన్యం ముందుంటుందని తెలియజేశారు.అలాగే క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడంలో శ్రీ వెంకటేశ్వర చిల్డ్రన్స్ హై స్కూల్ యాజమాన్యం గత నాలుగు దశాబ్దాలుగా తిరుపతి యువతను ప్రోత్సహిస్తున్నది అని తెలిపారు.పాఠశాల అధినేత కేఎస్ వాసు మాట్లాడుతూ విద్యార్థులలో సాంస్కృతిక అంశాల పట్ల ఆసక్తిని కనబరిచేలా ప్రోత్సహించడం మా పాఠశాల ప్రత్యేకత అని తెలియజేశారు.పాఠశాల ప్రిన్సిపల్ ప్రమీల కృష్ణన్. వైస్ ప్రిన్సిపల్ మోహకర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎన్ సి సి ట్రైనింగ్ షెడ్ ప్రారంభం

తిరుపతి విద్య ఏప్రిల్ 9 ప్రభాత వార్త



స్థానిక ఎన్ సి సి నగర్లో విద్యార్థులకు సౌకర్యంగా ఏర్పాటు చేసిన నూతన ట్రైనింగ్ కమ్ రెసిడెన్షియల్ షెడ్ ను బుధవారం ప్రారంభించారు.షెడ్ కు విరాళం అందించి నిర్మించిన అమర రాజా గ్రూప్ ఛైర్మన్ డాక్టర్ గల్లా రామచంద్ర ముఖ్యఅతిథిగా విచ్చేసి ఎన్‌సీసీ గ్రూప్ హెడ్ క్వార్టర్స్ గ్రూప్ కమాండర్ కల్నల్ సతీందర్ దహియాతో కలసి ట్రైనింగ్ షెడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి సి అధికారులు,ఎన్ సి సి క్యాడెట్లు పాల్గొన్నారు.

## వాడ వాడల్లో చలివేంద్రాలు

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 9 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి పురపాలకసంఘ పరిధిలోని వాడ వాడల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేసి వచ్చే భక్తులు,ప్రయాణీకులు,గ్రామస్థుల దాహార్తిని తీర్చాలంటూ శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి నిర్ణయించారు.ఈ మేరకు బుధవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో చలివేంద్రాలను ప్రారంభించారు. వాటిలో ప్రతి రోజూ నీటిని నింపుటకు ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేసారు. బుధవారం చలివేంద్రాలను పట్టణ పార్టీ అధ్యక్షుడు జి.విజయకుమార్ నాయుడు ప్రారంభించారు.వీటి నిర్వహణను మున్సిపాలిటి పర్యవేక్షిస్తుంది.ప్రధానంగా ఆర్‌టిసి బస్టాండు సమీపంలోని ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద, మున్సిపల్‌కార్యాలయంలో, రైల్వేస్టేషన్ సమీపంలో శ్రీరామనగర్‌కాలనీకి సమీపంలోని అమరజ్యోతి కళ్యాణ మండపం సమీపంలో చలివేంద్రాలను ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమాల్లో ఆయా వార్డుల నాయకులు పాల్గొన్నారు. విజయకుమార్‌తో పాటు మున్సిపల్ కమిషనర్ బి.యస్.గిరి కుమార్ సుబ్బయ్య, వేలు,గోపినాథ్, వెంకటేశ్ చౌదరి,మధులు పాల్గొన్నారు. మొదటి రోజు బుధవారం మజ్జిగ పంపిణి చేసారు.

## గ్రామకంఠం భూములను కాపాడండి: జనసేన

శ్రీకాళహస్తిరూరల్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త



ఏర్పేడు మండలంలోని పలు గ్రామాల్లో వైకాపా పార్టీ అధికారంలో లేకున్నా భూముల కబ్జాలు కొనసాగుతున్నాయని జనసేన పార్టీ నాయకులు శివమెత్తారు. బుధవారం శ్రీకాళహస్తి ఆర్‌డిఓకు వినతి పత్రం అందించారు.పార్టీ ఇన్‌చార్జి వినూత కోట మాట్లాడుతూ ఏర్పేడు మండలం అముదూరు గ్రామ పంచాయతీలోని మల్లం పల్లి గ్రామం సర్వే నెంబర్ 300/10లో 1.92 ఎకరాల భూమి గ్రామకంఠం రికార్డుల్లో ఉన్నట్లు వివరించారు.అయితే ఈ భూములను మండల వైసిపికి సంబంధించిన నాయకుని అనుయాయులు కబ్జా చేసి పట్టాలు తయారు చేసుకోవటానికి సన్నాహాలు చేస్తున్నారని ఈ మేరకు శ్రీకాళహస్తి మండల రెవెన్యూ కార్యాలయంలో అధికారులు, సిబ్బందిని మభ్యపెడుతున్నారని ఆరోపించారు. ఈ మేరకు బుధవారం గ్రామానికి చెందిన కొందరు తమకుఫిర్యాదుచేయటంతోతాము రికార్డులను పరిశీలించుకొని ఆర్‌డిఓకు ఫిర్యాదు చేసినట్లు వివరించారు.

## పరశురామేశ్వరుని సన్నిధిలో కాకినాడ ఎంఎల్ఏ



**శ్రీకాళహస్తిరూరల్,ఏప్రిల్ 9 ప్రభాతవార్త** ప్రపంచ ప్రసిద్ది చెందిన గుడిమల్లంలో వెలసిన పరశురామేశ్వరుని సన్నిధికి రోజు రోజుకు అతిధుల తాకిడి పెరుగుతుంది. పురావస్తుశాఖ పర్యవేక్షణలో నిర్వహిస్తున్న ఆలయాన్ని ఇటీవల కాలంలో స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి చక్కటి రోడ్డును ఏర్పాటు చేసారు.దాంతో తిరుపతికి వచ్చిన అతిధులు గుడిమల్లంలో వెలసిన పరశురామేశ్వరుని దర్శనానికి వస్తున్నారు.ఈ నేపధ్యంలో బుధవారం కాకినాడ ఎంఎల్ఏ వి.వెంకటేశ్వరరావు కుటుంబసమేతంగా స్వామి అమ్మవార్ల దర్శనానికి రాగా వారికి ఆలయ మర్యాదలతో మాజీ ఛైర్మెన్ బత్తలగిరినాయుడు, ఆలయ ఇఒ రామచంద్రారెడ్డిలు స్వాగతం చెప్పారు.ఆలయ ప్రధానార్చకులు వంశీకృష్ణ ఆలయ సిబ్బంది సత్కరించి తీర్థ ప్రసాదాలను అందించారు.

## 11 నుంచి శుకబ్రహ్మాశ్రమంలో వార్షికోత్సవాలు

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 9 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో జీవనది పవిత్ర సువర్ణముఖి నదీ ఒడ్డున వెలసిన శ్రీ శుకబ్రహ్మాశ్రమంలో వార్షికోత్సవాలు ఈ నెల 11 నుంచి ప్రారంభం కానున్నట్లు ఆశ్రమ పీఠాధిపతి విద్యాస్వరూపానందగిరి స్వామి బుధవారం తెలిపారు. ఇందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు.గీతా మకరంద కర్త రచయిత ఆశ్రమ వ్యవస్థాపకులు విద్యాప్రకాశానందగిరి స్వామి 27వ పుణ్యారాధన స్వామి వారి 112వ జన్మదిన వేడుకలు ఆశ్రమ 75వ వార్షికోత్సవాలు ఈ నెల 11 నుంచి 15 వరకు నిర్వహించుటకు నిర్ణయించినట్లు వివరించారు.

## హారతి పళ్ళేములు వితరణ



**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 9 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాల యానికి భక్తుల నుంచి విరాళాలు అందుతున్నాయి. ఈ నేపధ్యంలో బుధవారం చెన్నై ఎయిర్‌పోర్టు ఎజి ఎం ధర్మలింగం స్వామి అమ్మవార్లకు విఐపి పూర్ణకుంభం,హారతి పళ్ళేములు విరాళంగా అందించారు. బుధవారం ఎజిఎం ధర్మలింగం శ్రీజ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు, స్వామి వారిని దర్శించుకున్నారు. తరువాత ఇఒ బాపిరెడ్డిని కలసి విరాళాలను అందించారు. డెప్యూటీ ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి భజంత్రీలు పాల్గొన్నారు.

## అన్నమాచార్యలో కోడింగ్ పోటీ..

**రేణిగుంట ఏప్రిల్ 9 ప్రభాతవార్త** రేణిగుంట మండలం కరకంబాడి అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం కోడింగ్ పోటీలు 2025 ప్రారంభమయ్యాయి.పోటీలు బుధ గురువారాలు జరగనున్నాయి.పోటీలను ఐటిఈ స్టూడెంట్ ఫామ్ సీసీ విద్యార్థులకు నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నాదముని రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి పోటీల్లో పాల్గొనడం వల్ల విద్యార్థులు సాంకేతికపరంగా ఎంతో విజ్ఞానవంతులు అవుతారన్నారు. వివిధ కళాశాల నుండి దాదాపు 476 మంది విద్యార్థులు పాల్గొనడం సంతోషకరమైన విషయం అన్నారు. పోటీలకు పూర్తి సహకారాలు అందిస్తున్న విద్యా సంస్థల గౌరవ చైర్మన్ గంగిరెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో సిఇసిహెచ్ఓడి పుష్పలత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడపొద్దు... డీఎస్పీ

**రేణిగుంట ఏప్రిల్ 9 ప్రభాతవార్త** వాహనాలను నిబంధనలకు విరుద్ధంగా నడిపితే జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు చర్యలు కఠినంగా ఉంటాయని రేణిగుంట డిఎస్పి శ్రీనివాసరావు హెచ్చరించారు. తిరుపతి ఎస్పీ ఆదేశాల మేరకు రేణిగుంట సబ్ డివిజన్ గాజులమండ్యం, ఏర్పేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ జంక్షన్లో, కూడల్లు క్రాస్ల వద్ద డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో డ్రైవ్ నిర్వహించారు. వాహనాలను నిబంధనలకు విరుద్ధంగా నడిపిన 77 మందిపై కేసులు నమోదు చేశారు. దాదాపు 139 వాహనాలను సీజ్ చేశారు. 77 మందిని న్యాయస్థానంలో హాజరుపరచగా న్యాయమూర్తి ఒక్కొక్కరికి 2500 జరిమానా విధించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ లైసెన్సులు, వాహన రికార్డులు దగ్గర ఉంచుకోవాలన్నారు.

## రెగ్యులర్ వైస్ ఛాన్సలర్ గా బిసిలను నియమించాలి




**తిరుపతి విద్య, ఏప్రిల్ 9 ప్రభాతవార్త** రెగ్యులర్ వైస్ ఛాన్సర్ నియామకాల లో సీనియర్ బిసి ప్రొఫెసర్లకు అవకాశం కల్పించాలని మంగళగిరి లోని ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ మధు మూర్తికి ఆంధ్రప్రదేశ్ బీసీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పర్చూరు నారాయణ గౌడ్ వినతిపత్రం ఇచ్చారు.డాక్టర్ నారాయణ గౌడ్ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం మొదటి నుండి బీసీ లకు పెద్దపీట వేస్తున్నారు . విద్యాశాఖలో కీలకమైన వైస్ ఛాన్సర్ నియామకాల లో అర్హులైన సీనియర్ బీసీ ప్రొఫెసర్లకు అవకాశం కల్పించాలని70 సంవత్సరాలచరిత్రకలిగిన శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయంలో తెలుగుదేశం ప్రభుత్వంలో ఇప్పటివరకు బీసీలకు వైస్ ఛాన్సర్ పదవి ఇవ్వలేదు. త్వరలో జరగబోయే రెగ్యులర్ వైస్ ఛాన్సర్ నియామకాల్లో ఎస్వియుకు సీనియర్ బిసి ప్రొఫెసర్లు నియమించాలని చైర్మన్‌ను కోరారు.వీరి వెంట రాజశేఖర్, సాయి,నక్క గోపీచంద్,డాక్టర్ సునీల్, రవీంద్ర,దుర్గారావు, అశోక్ ఉన్నారు.

# తిరుపతి డివిజన్

## నిరసనలతో హోరెత్తిన పంచాయతీ కార్యాలయం

**రేణిగుంట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త** రేణిగుంట, పంచాయతీ కార్యాలయం బుధవారం కార్మికుల నిరసనలతో హోరెత్తింది. పంచాయతీ కార్మికులకు తక్షణం జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. 22 నెలల పిఎఫ్ ఎవరి ఖాతాలో జమ చేశారో తెలియజేయాలంటూ నిలదీశారు. కార్మికులకు వెంటనే యూనిఫామ్, సబ్బులు, గ్లౌజులు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. తమ న్యాయసమతమైన సమస్యలను పరిష్కరించకపోతే నిరసనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. వామపక్షనేతలు అనుబంధ ఏఐటీయూసీ, సిఐటియు మద్దతు తెలిపారు. నిరసనలో వర్కర్స్ యూనియన్ నాయకులు సుబ్బరాజు, చలపతి, సురేష్, రమణ, మణి, కార్తీక్, చంద్రకళ, ధనమ్మ, గంగాదేవి, లక్ష్మమ్మ, ఏఐటియుసి నాయకులు రాధాకృష్ణ, సిపిఐ నాయకులు మురళి, సిపిఎం నాయకులు హరినాథ్, సెల్వరాజ్, ఈశ్వరి తదితరులు ఈఓపిఆర్డి ప్రభు రావు, కార్యదర్శి మణిలకు వినతి పత్రం సమర్పించారు. సీఐ శరత్ చంద్ర తమ సిబ్బందితో భద్రతా చర్యలు చేపట్టారు.

## క్యాన్సర్ వ్యాధిని నయం చేయవచ్చు... డాక్టర్ వెంకయ్య బాబు



**రేణిగుంట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త** ఎలాంటి క్యాన్సర్ వ్యాధినైనా ప్రారంభ దశలో గుర్తిస్తే నయం చేయవచ్చని టాటా క్యాన్సర్ ఆసుపత్రి ట్రస్ట్ డాక్టర్ వెంకయ్య బాబు అన్నారు. రాష్ట్రీయ సేవాసమితి (రాస్) ప్రధాన కార్యదర్శి డాక్టర్ వెంకటరత్నం ఆదేశాల మేరకు రాస్ పొదుపు సంఘాల సంచాలకులు నాగరాజు సూచనలతో రేణిగుంట మండలం కరకంబాడి ఇందిరానగర్ రాస్ కార్యాలయంలో రాస్,టాటా ట్రస్ట్ సంయుక్తంగా క్యాన్సర్ పై ఉచిత స్క్రీనింగ్, అవగాహన సదస్సుతోపాటు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. టాటా ట్రస్ట్ డాక్టర్ వెంకయ్య బాబు బృందం అవసరమైన వారికి రక్త పోటు, మధుమేహం, నోరు రొమ్ము గర్భాశయ క్యాన్సర్ పరీక్షలు ఉచితంగా చేశారు. కార్యక్రమంలో టాటా ట్రస్ట్ వైద్యులు వెంకయ్య బాబు, హేమంత్ కుమార్, రెడ్డి కుమారి, మెహతాజ్, అమరావతి, మహేంద్ర, మహిళా జ్యోతి ట్రస్ట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటేష్, ఫీల్డ్ ఆఫీసర్ గిరి ప్రసాద్, అన్బలగన్, ఇందుమతి, స్వాతి, నాగమణి, జ్యోతి, శంకరయ్య, మునిరత్నం, ట్రస్టీలు సుబ్బరత్నమ్మ, నిత్య సుధ, క్లస్టర్ లీడర్లు సభ్యులు పాల్గొన్నారు. ఇది ఇలా ఉండగా రేణిగుంట రాస్ చైల్డ్ ఫండ్, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సంయుక్తంగా మండలంలోని కృష్ణాపురం గ్రామం నందు పోషకాహారంపై పక్షోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు.

## లేత మనసులకు హత్తుకునేలా పాఠాలు చెప్పాలి



**పాకాల, ఏప్రిల్ 9, ప్రభాతవార్త** పాకాల మండల విద్యా శాఖాధికారి బాబ్జి బుధవారం పెద్దెమ్మ గారి పల్లి, పులివర్తి వారిపల్లి పాఠశాలలో పర్యటించి ఉపాధ్యాయులు పిల్లల మనసుకు హత్తుకునే విధంగా చదువు చెప్పినప్పుడువారికి ఆచదువు పునాదిగా మారుతుందన్నారు. అవసరమైన చోట ఉపాధ్యాయులు కింద కూర్చొని పాఠాలు చెప్పాలని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థికి తమ జీవిత కాలంలో ఒక ఉపాధ్యాయున్ని ఆదర్శంగా తీసుకుంటారని కాబట్టి ఆ దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. విద్యార్థుల రాసిన వర్క్ బుక్స్‌లను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జయ చంద్ర రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## పశుగ్రాసం పెంపకానికి ప్రభుత్వ సాయం

**వడమాలపేట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** వేసవిలో పశుగ్రాసం కొరతను అధికమించడానికి ఉపాధిహామీ పథకం ద్వారా గడ్డి పెంపకం చేసుకునే రైతులకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేస్తుందని వడమాలపేట పశు వైద్యాధికారి మురళీధర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ వేసవిలోపాడి ఆవులకు పచ్చిగడ్డి అందించాలన్న లక్ష్యంతో రైతులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం కింద రైతులకు 10 సెంట్ల భూమిలో గడ్డి పెంపకానికి ఏడాదికి 6598 రూపాయలు, 50 సెంట్లలో గడ్డి పెంపకానికి 32992 రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ లబ్ధి పొందడానికి రైతులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు,

## ఇంటి పట్టాల కోసం 29 రోజులు దాటిన రిలే నిరాహారదీక్ష



**బుచ్చినాయుడు కండ్రిగ, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** ఇంటి పట్టాల కోసం కనమనంబేడు గ్రామం దళితులు సీపీఐ ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్ష నేటికీ 29 రోజులు గడుస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరంగా ఉందని సీపీఐ నాయకులు చిన్నిరాజు, మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య వాపోయారు. సీపీఐ నాయకులు మాట్లాడుతూ ఇంటి స్థలాల కోసం రిలే నిరాహారదీక్షలు చేస్తున్నారెవెన్యూ అధికారులు స్పందించకపోవడం బాధాకరమని, గూడు కోసం ఇంటి స్థలాలు కేటాయించాలని రిలే నిరాహారదీక్షలు చేస్తుంటే అధికారులు చూసిచూడనట్టు వ్యవహరిస్తూ నడుచుకోవడం బాధాకరమన్నారు. కనమనంబేడు గ్రామం దళితులు, సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం - ఎమ్మెల్యే

**కేవీబీ పురం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే ఆదిమూలం అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. మొదటి కోటమంగాపురంలో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. వగత్తూరులో పశువుల నీటి తొట్టెల నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అక్కడ ఇల్లు లేని పేదలకు పొజిషన్ పత్రాలను అందజేశారు. రైతులకు వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేశారు. మండలంలో రైతులు నష్టపోకుండా సాధ్యమైనంత త్వరలోనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ మునిరత్నంరెడ్డి, వ్యవసాయాధికారి మురళీకృష్ణకుమార్, నాయకులు రమేష్, మాజీ ఎంపీపీ మణి, మాజీ జడ్పీటీసీ శ్రీహరియాదవ్, సురేష్‌రెడ్డి, సర్పంచ్ బాలాజీ, ప్రవీణ్, అయ్యప్ప, సర్పంచ్ గోపాల్,ఏఈ ప్రవీణ్, బీజేపీ మండల అధ్యక్షుడు బాబుయాదవ్, జనసేన మండల అధ్యక్షుడు థామస్, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థి సృజనాత్మక ఆలోచనతో స్మార్ట్ డిజిటల్ స్టెతోస్కోప్



**తిరుపతి విద్య, ఏప్రిల్ 9 ప్రభాతవార్త** పద్మావతి మహిళా వర్సిటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మా సూటికల్ టెక్నాలజీలో బిఫార్మసీ చదువుతున్న విద్యార్థిని వైష్ణవి హరిష్ తన సృజనాత్మక ఆలోచనకు పదునుపెట్టి స్మార్ట్ డిజిటల్ స్టెతోస్కోప్ పరికరాన్ని రూపొందించడంలో విజయం సాధించింది. యూఎస్ ఎంబసీ సహకారంతో ఉకాన్ గ్లోబల్ సంస్థ భాగస్వామ్యంతో ఢిల్లీలోని అమెరికన్ సెంటర్ వేదికగా ఫిబ్రవరి 3వ తేదీ నుంచి ఈనెల 2వతేదీ వరకు జరిగిన స్టార్టప్ నెక్సస్ కోహోర్ట్20 ప్రోగ్రామ్లో వర్సిటీ విద్యార్థిని వైష్ణవి ఈ పరికరాన్ని రూపొందించి ప్రజంటేషన్ దిగ్విజయంగా పూర్తి చేసి సర్టిఫికేట్ అందుకుంది. ఈ సందర్భంగా వర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఉమ, విభాగాధిపతి ప్రొఫెసర్ జోష్నా రాణి, అధ్యాపకులు విద్యార్థిని అభినందించి సర్టిఫికేట్ ను అందజేశారు.

## మదర్ ల్యాండ్ నర్సింగ్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి



**తిరుపతి విద్య, ఏప్రిల్ 9 ప్రభాత వార్త** తిరుపతి ఆటోనగర్ సమీపంలో ఉన్న మదర్ ల్యాండ్ నర్సింగ్ కాలేజీలో ఒక పక్క కన్స్ట్రక్షన్ జరుగుతుంది.మరోపక్క విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్నారు.ఆ కన్స్ట్రక్షన్ జరుగుతున్న సమయంలో విద్యార్థులకి ఎలాంటి హాని జరిగిన అక్కడ పట్టించుకోని పరిస్థితి ఎందుకంటే గతంలో ఈ సంఘటన అనేది జరిగింది.అలాగే అక్కడ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థుల నుండి అధిక మోతాదులో ఫీజు వసూలు చేయడమే కాకుండా ఇంకా ఫీజులు కట్టాలని విద్యార్థినిలను వేధిస్తూ వాళ్ళకి హాల్ టికెట్లు ఇవ్వకుండా పరీక్షలు రాయినివ్వమని భయపెడుతున్నారు. కళాశాలలో అర్హత లేని ఉపాధ్యాయులచే విద్యను బోధిస్తున్నారు. సరైన ల్యాబ్ ఈక్యుమెంట్స్ లేకుండా క్లాస్ నిర్వహిస్తున్నారు. ఈ కళాశాల యాజమాన్యం ప్రభుత్వ అధికారులు కళ్ళు కప్పి ఈ యొక్క దుర్మార్గానికి పాల్పడుతున్నారా లేదా ప్రభుత్వ అధికారులే కళ్ళు మూసుకొని వీళ్ళ ఆటంకాలుకి అడ్డు తొలగిపోతున్నారా అర్థం కాని పరిస్థితి.వెంటనే ఈ కళాశాలకు పరిమిషన్ రద్దు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలుగా డిమాండ్ చేస్తున్నారు .ఈ కార్యక్రమంలో వైయస్సార్ విద్యార్థి విభాగం ఎస్ వి వర్సిటీ మన్నం ప్రేమ్ కుమార్, లోకేష్,యుగేందర్,ముని,సుకుమార్ పాల్గొన్నారు.

## ఏపిఎస్ఆర్టీసి స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాదిగా రాజేశ్వరరావు

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త



న్యాయవాది గుమ్మళ్ళ రాజేశ్వరరావును ఏపిఎస్ఆర్టీసి స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాదిగా నియమించారు. తిరుపతి జిల్లా ఏపిఎస్ఆర్టీసి స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాదిగా శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది రాజేశ్వరరావును నియమించినట్లు ఉత్తర్వులు అందించారు. శ్రీకాళహస్తిలోని అదనపు జిల్లా కోర్టు ఏర్పడిన తర్వాత తొలిసారి ఏపిఎస్ఆర్టీసి స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాదిగా నియమించడం సంతోషంగా ఉందని రాజేశ్వరరావు తెలిపారు. అలాగే ఏపిఎస్ఆర్టీసి లోని పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానన్నారు.

## సర్పంచ్ చిత్రపటానికి నివాళులు

**విజయపురం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** మండలంలోని ఇళ్ళత్తూరులో బుధవారం ఇటీవల మృతి చెందిన సర్పంచ్ దీప్తగోపిరాజు చిత్రపటానికి పూలమాల వేసి వైసీపీ నాయకులు కుమారస్వామిరెడ్డి నివాళులర్పించారు. ఆమె ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు సతీష్‌యాదవ్, మణి, చెంచువరప్రసాద్, రమేష్, భాస్కర్‌రాజు, వేఖర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

## రీ సర్వేలను వేగవంతం చేయండి



వాకాడు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రీ సర్వేలను వేగవంతం చేయాలని జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ అరుణ్‌కుమార్ సూచించారు. బుధవారం మండలంలోని గంగన్నపాలెం గ్రామంలోని జరిగే రీసర్వే పనులను ఆయన పరిశీలించారు. అనంతరం మండల రెవెన్యూ తహశీల్దార్ కార్యాలయంలో సర్వేయర్ల సమావేశంలో ఆయన సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్‌ను పరిశీలిస్తూ సర్వేయర్ల ఉద్దేశించి మాట్లాడారు. విడుదల వారీగా రీసర్వేలను పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట డిఐఓ ఎస్.సుబ్బరాయుడు, మండల డిప్యూటీ తహశీల్దార్ సందీప్ కుమార్, మండల సర్వేయర్ శకుంతల, సర్వేయర్లు కీర్తి, మస్తానమ్మ, గోవర్ధన్, శ్రీలత, సాయికిరణ్, లక్ష్మిపార్వతి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## తాబేళ్ల సంరక్షణకు ప్రభుత్వం చర్యలు : జిల్లా కలెక్టర్



కోట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త: సముద్ర మార్గంలో వేల కిలోమీటర్లు పయనించి జిల్లా తీరానికి వచ్చి సంతానోత్పత్తి చేసి తమ ప్రాంతాలకు చేరుకునే అరుదైన అతిథి ఆలివ్ రిడ్లీ (తాబేలు) సంరక్షణకు అటవీశాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ప్రకృతి సమతుల్యతను పెంచే వీటి సంరక్షణకు ప్రభుత్వం ఆదేశాలతో జిల్లా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టారు. బుధవారం ఉదయం కోట మండలం శ్రీనివాసపత్రం వద్ద సముద్ర తీరంలో వందలాది తాబేలు పిల్లలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, అటవీశాఖ అధికారి వివేక్ ఆధ్వర్యంలో వదిలారు. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, జపాన్ తదితర దేశాల నుంచి ఆలివ్‌రిడ్లీలు వేలాది కిలోమీటర్లు సముద్రంలో ప్రయాణించి ఏటా జిల్లాలోని తూర్పు తీరానికి వస్తాయి. నదులు, సముద్రం కలిసే చోట వీటి సంతానోత్పత్తికి అనువుగా ఉండటంతో ఇక్కడికి వచ్చి గుడ్లు పెట్టి వెళ్లిపోతుంటాయి. లక్షల సంఖ్యలో సంతానోత్పత్తి చేస్తాయి. ఈ క్రమంలో వీటిని సంరక్షించేందుకు ప్రభుత్వం తాబేలు పిల్లలను సముద్రంలోకి వదులుతుంది. ఈ కార్యక్రమంలో నాయుడుపేట రేంజ్ ఆఫీసర్ డివి రమణయ్య, బీట్ ఆఫీసర్లు శ్రీనివాసులు, ధనలక్ష్మి, రవి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు పౌష్టికఆహారం అందించాలి : పిడి



నాయుడుపేట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త: అంగన్‌వాడి కేంద్రాల్లో చదువుతున్న చిన్నారులకు పౌష్టిక ఆహారం తప్పనిసరిగా అందించాలని తిరుపతి ప్రాజెక్ట్ డైరెక్టర్ వసంతబాయ్ అంగన్‌వాడి టీచర్లను ఆదేశించారు. సిడిపిఓ కార్యాలయంలో బుధవారం పెళ్ళకూరు మండలంలోని అంగన్‌వాడిలు, ఆయాలకు నిర్వహించిన ప్రత్యేక సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వసంతబాయ్ మాట్లడుతూ అంగన్‌వాడి కేంద్రాల్లో విద్యార్థులకు అందించే పౌష్టిక ఆహారంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అంగన్‌వాడి కేంద్రాల్లో చుటుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈసమావేశంలో ఆమె వెంట సిడిపిఓ ఉమామహేశ్వరి, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడి టీచర్లు,ఆయాలు ఉన్నారు.

## రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి

**-ఉద్యన వనశాఖ అధికారి ఆనంద్‌రెడ్డి**

వెంకటగిరిరూరల్, ఏప్రిల్ 9ప్రభాతవార్త: వెంకటగిరి సబ్ డివిజన్‌లోని సన్న చిన్నకారు ఉద్యన వన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని వెంకటగిరి సబ్‌డివిజన్ ఉద్యనవశాఖ అధికారి ఆనంద్‌రెడ్డి బుధవారం అన్నారు. వెంకటగిరి సబ్‌డివిజన్‌లోని ఉద్యనవన సాగు రైతులకు కార్యలయంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేసి ప్రభుత్వం అందిస్తున్న రాయితీలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లడుతూ ఉద్యనవన సాగు రైతులు బొప్పాయి,ఆరటి సాగులపై మక్కువ చూపాలని అందుకోసం ప్రభుత్వం ఒక హెక్టరు బొప్పాయి, సాగుకు 18500 రూపాయులు, ఒక హెక్టరు అరటి సాగుకు 30వేలు రూపాయులు ఇస్తున్నట్లు తెలిపారు. కూరగాయ విత్తనాలును 50శాతం రాయితీతో అందిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా వెంకటగిరి, బాలాయపల్లి మండలాల్లో ఉన్న కూరగాయ తోటలను పరిశీలించినట్లు తెలియజేశారు.

## తెగుళ్ళు నివారణపై అవగహన సదస్సులు

వెంకటగిరిరూరల్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త: వెంకటగిరి సబ్ డివిజన్‌లోని వెంకటగిరి, డక్కిలి, బాలాయపల్లి,సైదాపూరం మండలల్లోని వేరుశనగ సాగు చేస్తున్న రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తలచే అవగహన సదస్సులు ఏర్పాటు చేయిస్తున్నట్లు వెంకటగిరి సబ్‌డివిజన్ వ్యవసాయ సహయ సంచాలకులు నాగర్జున్ సాగర్ తెలిపారు. బుధవారం ఆయన విలేకర్లుతో మాట్లడుతూ వేరుశనగ సాగులో రైతులు సస్యరక్షణ పద్ధతులు క్రమం తప్పకుండా పాటిం చాలని తెలిపారు. రసాయన ఎరువులు,పురుగు మందులు వాడకం తగ్గించి సేంద్రీయ ఎరువులు వాడకంపై మక్కువ చూపాలని తెలిపారు.వెంకటగిరి సబ్ డివిజన్‌లో సుమారు 800హెక్టర్లుల్లో రైతులు వేరుశనగ పంటను సాగు చేస్తున్నరని వివరించారు. రైతులు తప్పకుండా పంటల బీమా పధకం సద్వినియాగం చేసుకోవాలని ప్రకృతి వైపరీత్యా వల్ల పంట నష్టపోతే ప్రభుత్వం పంటకు బీమా చెల్లిస్తుందని తెలిపారు.ఆయన వెంట వెంకటగిరి, బాలాయపల్లి వ్యవసాయశాఖ అధికారిణిలు తదితరులు ఉన్నారు.

## గర్భిణీ స్త్రీలకు భోజనాలు పంపిణీ



గూడూరు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు డాక్టర్ ఎన్.హరిప్రసాద్ దాతృత్వంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వచ్చిన నిరుపేద గర్భిణీ స్త్రీలకు వెజిటబుల్ రైస్, గుడ్డు, అరటిపండు, వాటర్ బాటిల్స్‌లను ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ షరీనా, డాక్టర్ ఎన్ హరిప్రసాద్ చేతుల మీదుగా పంపిణీ చేయడమైనది. అనంతరం డాక్టర్ షరీనా మాట్లాడుతూ మా ప్రభుత్వ ఆసుపత్రికి చుట్టుపక్కల మండలాల నుంచి వచ్చేటువంటి నిరుపేద గర్భిణి స్త్రీలకు భోజనాలకు ఇబ్బంది పడకుండా జన విజ్ఞాన వేదిక వారు గత 11 సంవత్సరాల నుండి నిరంతరాయంగా భోజనాలు పంపిణీ చేసారు. ఈ రాష్ట్రంలో ఎక్కడా లేదని అది గూడూరు జనవిజ్ఞాన వేదిక వారికే సాధ్యమని తెలిపారు. ఈ నెలలో భోజనాలకు దాతృత్వం వహించిన డాక్టర్ ఎన్ హరిప్రసాద్, వరుసగా ఆరుసార్లు టీబి నివారణకు కృషి చేసినందుకుగాను అవార్డు అందుకోవటం చాలా ఆనందంగా ఉందని వారు కూడా ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారని వారు ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. జే.వి.వి.ఆధ్వర్యంలో హరిప్రసాద్‌ని శాలువా, ఫ్లవర్ బొకేలతో సన్మానించారు. డాక్టర్ హరిప్రసాద్ మాట్లాడుతూ జే.వి.వి లాంటి సంస్థ ద్వారా నేను నిరుపేదలకు సహాయం చేయటం చాలా సంతోషాన్నిస్తుందని ముందు ముందు ఇంకా మంచి కార్యక్రమాలు జేవివి వారి ద్వారా చేస్తానని నాకు ఇంత మంచి అవకాశం కల్పించిన జేవివి వారికి కృతజ్ఞతలు తెలియ జేస్తున్నానని చెప్పారు. ఈ కార్యక్రమ ంలో జేవివి అధ్యక్షులు వేగూరు రాజేంద్రప్రసాద్, చెంచు నారాయణ, పురుషోత్త మరావు, రామమోహన్, ప్రభాకర్, ఇబ్రహీం, సుబ్బారావు, ఆనంద్, శ్రీనివాసాచారి, రజిని, నిమ్మకాయల రవి, అరుణ్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## రైలు మార్గ డబ్లింగ్‌కు కేంద్ర కేబినెట్ ఆమోదం

**- కేంద్ర మంత్రికి ధన్యవాదాలు తెలిపిన తిరుపతి ఎంపీ గురుమూర్తి**



వెంకటగిరి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త: తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి తన నిరంతర ప్రయత్నాలతో మరో ముఖ్యమైన అభివృద్ధి కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం నుంచి ఆమోదం సాధించారు. తిరుపతి-పాకాల-కాట్పాడి రైలు మార్గాన్ని డబుల్ లైన్‌గా అభివృద్ధి చేయడానికి డబ్లింగ్ పనులకు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రాజెక్ట్ మొత్తం 104 కిలోమీటర్ల పొడవుతో, దాదాపు రూ. 1332 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్నారు. ఆంధ్రప్రదేశ్ మరియు తమిళనాడు రాష్ట్రాల్లోని మూడు జిల్లాల్లో ఈ లైన్ విస్తరించబడి ఉంది. ఈ లైన్ నిర్మాణంతో తిరుపతి, శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రాలకి ప్రయాణ సమయం తగ్గి, ప్రయాణికులకు సౌలభ్యంగా ఉంటుందని ఎంపీ గురుమూర్తి తెలిపారు. గతంలో కేంద్ర రైల్వే మంత్రిని కలిసి విన్నవించడం, రైల్వే శాఖకు సంబంధించిన పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ కు కూడా సమస్యను గూర్చి వివరించారు. ఇండియన్ రైల్వే బోర్డు ఛైర్మన్, సిఈఓలతో సమావేశం కావడం ద్వారా ఈ ప్రాజెక్టు ప్రాధాన్యతను వివరించారు. ఇవన్నీ కలిపి కేంద్రం నుండి ఆమోదం రాకడానికి కీలకంగా నిలిచాయి. ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ లభించిన నేపథ్యంలో ఎంపీ కేంద్ర ప్రభుత్వానికి, కేంద్ర రైల్వే మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

## ముదిరాజ్‌లకు సముచిత స్థానం కల్పించాలి



నాయుడుపేట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త: చట్టసభల్లో ముదిరాజ్‌లకు సముచితస్థానం కల్పించాలని రాష్ట్రముదిరాజ్ మహసభ అధ్యక్షుడు కోమటి విష్ణువర్ధన్‌రావు కోరారు. ఆయన విజయవాడ నుండి రోడ్డుమార్గన తిరుపతికి వెళుతుండగా మార్గమధ్యలో నాయుడుపేట మల్లాం జంక్షన్ వద్ద ముదిరాజ్ సంఘం నాయకులు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం పలువురు ముదిరాజ్ సంఘం నాయకులు కోమటి విష్ణువర్ధన్‌రావును, నాయుడుపేట బార్ అసోషియేషన్ అధ్యక్షులు ఆశా చెంచు కృష్ణయ్యను బుధవారం ఘనంగా శాలువాలతో సత్కరించారు. ఈసందర్భంగా కోమటి విష్ణువర్ధన్‌రావు మాట్లడుతూ రాష్ట్రంలో 29లక్షల మంది ముదిరాజ్‌లు ఉండగా కులగణనలో తక్కువగా చేసి చూపిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీసిలలో అత్యధిక శాతం ఉన్న ముదిరాజ్‌లకు చట్టసభల్లో సముచితస్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట ముదిరాజ్ రాష్ట్రమాజీ అధ్యక్షుడు వెంకటనారాయణ,శేషగిరిరావు, రాజేష్,గోనుపల్లి గురుమూర్తి తదితరులు ఉన్నారు.

## రీ సర్వేను నెల ఆఖరి లోపల పూర్తి చేయాలి



బాలాయపల్లి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త: ఈనెల అక్కడ లోపల పైలెట్ ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలని జిల్లా సర్వేయర్ అరుణ్‌కుమార్ తెలిపారు. మండలంలోని తాళ్లపల్లి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద రీ సర్వేకు ఎంపిక చేసినట్లు చెప్పారు. బుధవారం తాసిల్దార్ కార్యాలయంలో మండల సర్వేయర్లతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో 333 గ్రామాలను రీ సర్వేకు ఎంపిక చేసినట్లు తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు కింద మొదట ఈ గ్రామాలను చేపట్టినట్టు తెలిపారు. ఈ నెలాఖరు నాటికి ఇది సర్వే పూర్తి చేస్తామని చెప్పారు. తాళ్లపల్లి గ్రామంలో రీసర్వే సక్రమంగా జరగడంలేదని సర్వేర్లపై అసహనం వ్యక్తం చేశారు. రెండవ దశలో పైలెట్ ప్రాజెక్టు గ్రామాల్లో ఎంపిక చేస్తామని చెప్పారు. సమావేశంలో డిప్యూటీ సర్వే సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ అసిస్టెంట్‌ను విధుల నుండి తొలగింపు

బాలాయపల్లి,ఏప్రిల్ 9 ప్రభాతవార్త: మండలంలో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న టెక్నికల్ అసిస్టెంట్ వెంకటయ్య, పిగిలాం, మన్నూరు గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు మస్తానయ్య ప్రవీణ్‌లను విధుల నుండి తొలగిస్తూ పిడి శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేశారని బుధవారం ఎంపిడిఓ డిజె వినీల్ కుమార్, ఏపిఓ జ్యోతిలు తెలిపారు. వీరి నుండి 30లక్షల రూపాయల రికవరీకి ఆదేశించారు. సస్పెన్షన్ ఉత్తర్వులను కార్యాలయానికి పంపించారు.

## పేదల ఆకలి తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్**



పుత్తూరు, ఏప్రిల్ 9 ప్రభాత వార్త : పేదల ఆకలి తీర్చడమే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గాలి భాను ప్రకాశ్ అన్నారు. బుధవారం పుత్తూరు పట్టణంలో ఆయన అన్నా క్యాంటీన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద వారికి కేవలం 5 రూపాయలకే పోషకాహారం ఇవ్వాలనే సదుద్దేశ్యంతో అన్నా క్యాంటీన్ ప్రారంభించినట్టు తెలిపారు. పేదలంతా అన్నా క్యాంటీన్‌లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతున్నాయన్నారు. ఇచ్చిన మాట ప్రకారం టిడిపి ప్రభుత్వం హామీలను నెరవేరుస్తోందన్నారు. అతి తక్కువ సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో రూ. 8000 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు సిద్ధంగా వున్నారని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని పక్కన పెట్టి దోచుకోవడం, దాచుకోవడం అనే రీతిలో ప్రవర్తించారని విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ప్రజలంతా ఇబ్బందులు లేకుండా ఆనందంగా వున్నారన్నారు. కార్యక్రమంలో కమిషనర్ మంజునాథ్ గౌడ, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులను పరామర్శించిన ప్రాజెక్ట్ డైరెక్టర్



నాయుడుపేట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త: పెళ్ళకూరు మండలంలోని కానూరు దళితవాడలో ఉన్న అంగన్‌వాడి కేంద్రంలో చదువుతున్న విద్యార్థులు కలుషిత ఆహారం తీసుకొని అస్వస్థతకు గురైన సంగతి తెలిసిందే. అయితే విషయం తెలుసుకొన్న తిరుపతి ప్రాజెక్ట్ డైరెక్టర్ వసంతబాయ్ బుధవారం నాయుడుపేట ప్రభుత్వ వైద్యశాలకు చేరుకొని విద్యార్థులను పరామర్శించారు. అనంతరం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను వివరాలు అడిగి తెలుసుకొన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అనంతరం పెళ్ళకూరు మండలం కానూరు దళితవాడలో అంగన్‌వాడి కేంద్రాన్ని పరిశీలించారు. కలుషిత ఆహారంతో విద్యార్థుల అస్వస్థతకు కారణమైన అంగన్‌వాడి టీచర్, ఆయాలకు మెమో ఇవ్వాలని సిబ్బందిని ఆదేశించారు. ఈసందర్భంగా పిడి వసంతబాయ్ మాట్లడుతూ అంగన్‌వాడి కేంద్రంలో చిన్నారులకు అన్ని సౌకర్యాలు కల్పించి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆహార విషయంలో పిల్లల పట్ల అంగన్‌వాడిలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో సిడిపిఓ ఉమామహేశ్వరి,అంగన్‌వాడి టీచర్లు, ఆయాలు తదితర సిబ్బంది ఉన్నారు.

## పౌష్టికాహార పక్షోత్సవాలు



గూడూరు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త: మండలంలోని నెలటూరు, చవటపాల్యెం గ్రామాల్లో ఉన్న అంగన్‌వాడి పరిధిలోగల గర్భిణీలు, బాలింతలు, పిల్లల తల్లుల పౌష్టికాహారంపై అంగన్‌వాడి సూపర్వైజర్ బి.హైమావతి అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ గర్భిణీ దశ నుండి ప్రసవించిన తర్వాత దశ వరకు మొదటి 1000 రోజుల సంరక్షణ పై శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పిల్లలలో పోషకాహార లోపం లేకుండా తగిన జాగ్రత్తలతో పిల్లలకు పోషకాహారం తినిపించాలన్నారు. ఆరు నెలల నుండి 3 సంవత్సరాల పిల్లలకు ప్రతి రోజు గుడ్డు, బాలామృతం, పాలు, భోజనం తినిపించాలన్నారు. బరువు తక్కువ పిల్లలు ఎస్ఎం, ఎంఎం, ఎస్‌యుడబ్ల్యూ పిల్లలు మీద శ్రద్ధ పెట్టాలని తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ కామాక్షి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మురళి, సుబ్బారావు పాల్గొన్నారు.

## పారిశుద్ధం పనులను పరిశీలించిన కమిషనర్



తిరుపతి కార్పొరేషన్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త: నగరంలో పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలోని 25 వార్డులోగల కర్ణాల వీధి, అరవల్లి వీధి, వేశాలమ్మ గుడి వీధి, బలిజ వీధి తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో వస్తున్న పారిశుద్ధ్య పనులు బాగా చేపట్టాలని అన్నారు. ప్రతి వీధిలో చెత్త వాహనం వచ్చేలా చూడాలని అన్నారు. నగరంలో పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. స్వచ్ఛ భారత్‌లో తిరుపతి ముందుస్థానంలో ఉండేలా ప్రజలు సహకరించాలని అన్నారు. ప్రతి ఇంటి వద్ద చెత్త సేకరణ జరుగుతోందని అనరు తడి, పొడి చెత్త వేర్వేరుగా ఇవ్వాలని అన్నారు. కమిషనర్ వెంట కార్పొరేటర్ నరసింహచారి, మునిసిపల్ ఇంజినీర్ తులసి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ రాజు, ఏసిపి బాలాజీ, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య తదితరులు ఉన్నారు.

## నైపుణ్యం వున్న వారికి మెండుగా ఉపాధి అవకాశాలు

**- ఖైదీల సంకల్ప-స్కిల్ ట్రైనింగ్ కార్యక్రమంలో కలెక్టర్ సుమిత్‌కుమార్**



చిత్తూరు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త: వృత్తిరీత్యా నైపుణ్యం వున్న వారికి మాత్రమే ఉపాధి అవకాశాలు అధికంగా వుంటాయని, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరు మెరుగైన వృత్తి నైపుణ్య శిక్షణ పొందాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. జిల్లా జైలులో బుధవారం ఖైదీలకు సంకల్ప-స్కిల్ ట్రైనింగ్ కింద మల్టీ స్కిల్ ట్రేడ్ శిక్షణ పొందిన వారికి కలెక్టర్ సుమిత్‌కుమార్ సర్టిఫికేట్ల ప్రదానం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్ట్రిషియన్, ప్లంబర్, ఏసిమెకానిక్ వంటి వృత్తుల వారు నైపుణ్యంను పెంచుకుని ఆర్థికంగా ఎదుగాల న్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఖైదీలకు శిక్షణ అనంతరం సత్‌ప్రవర్తనతో ఆర్థికంగా ఎదగడానికి సంకల్ప-స్కిల్ ట్రైనింగ్ కింద మల్టీ స్కిల్ ట్రేడ్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగిందని, భవిష్యత్తులో ఈ కార్యక్రమం ద్వారా మరింత మందికి నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. డిఆర్‌డిఎ, స్కిల్ డెవలప్‌మెంట్ అధికారుల ద్వారా స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంకు, సప్తగిరి గ్రామీణ బ్యాంకుల ద్వారా రుణ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. తద్వారా వారు పొందిన నైపుణ్య శిక్షణ మేరకు ఉపాధి ఏర్పాటు చేసుకోవచ్చు నన్నారు. జిల్లా జైలు సూపరింటెండెంట్ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణలో భాగంగా కలెక్టర్ సుమిత్‌కుమార్ సూచనల మేరకు ఫిబ్రవరి 3వ తేదీ నుండి మార్చి 24వ తేదీ వరకు 34మంది జైలు ఖైదీలకు డిఆర్‌డిఎ, స్కిల్ డెవలప్‌మెంట్, న్యాక్ సమన్వయంతో మల్టీ స్కిల్ ట్రేడ్ నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఖైదీలకు శిక్షణను విజయవంతంగా పూర్తి చేశామని, ఈ కార్యక్రమం ద్వారా శిక్ష అనంతరం పౌర సమాజం లోకి అడుగుపెట్టిన అనంతరం ఎలాంటి తప్పులు చేయకుండా సత్‌ప్రవర్తన, సన్మార్గంలో నడవడానికి మార్గం చూపడం జరుగుతుంద న్నారు. జిల్లా జైలులో మహిళా ఖైదీలు వున్నారని వీరికి టైలరింగ్ వృత్తిలో శిక్షణ అందిస్తే భవిష్యత్తులో వారికి ఉపాధి లభిస్తుందని ఈ మేరకు వారికి టైలరింగ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించడానికి అవకాశం కల్పించాని ఆయన కలెక్టర్‌ను కోరారు. అలాగే ఖైదీల సంక్షేమం కోసం శిక్ష ముగిసిన అనంతరం జీవనోపాధులు కోసం మెరుగైన శిక్షణ అదిస్తున్నారని, టెన్త్ క్లాస్ శిక్షణా తరగతులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీదేవి, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి గుణశేఖర్, న్యాక్ ఎడి సతీష్, జైలు శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్కావెంజర్స్‌కాలనీ వాసులకు పట్టాలు ఇవ్వాలి

**-తొలి ప్రజాదర్బార్‌లో టిడిపి రాష్ట కార్యదర్శి పుష్పావతియాదవ్**



తిరుపతి,ఏప్రిల్ 9ప్రభాతవార్త: రాష్ట్రపార్టీ ఆదేశాలమేరకు తొలిసారిగా తిరుపతిలో బుధవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌కు పలు సమస్యలు వెల్లువెత్తాయి. నియోజకవర్గ ఇన్‌చార్జి సుగుణమ్మ నిర్వహించిన ఈ దర్బార్‌లో రాష్ట్రపార్టీ కార్యదర్శి వి.పుష్పావతియాదవ్ పాల్గొన్నారు. ఆమె ప్రాతినిధ్యం వహిస్తున్న స్కావెంజర్స్ కాలనీలో నివాసముంటున్న పేదలు, పారిశుధ్యకార్మికులు 40 సంవత్సరాలుగా అక్కడ నివాసముంటున్నారు.వీరికి గతంలోనే ఇళ్ళపట్టాలు ఇస్తామని ఎందరో హామీ ఇచ్చారు. అయితే అది సఫలంకాలేదు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పేదలకు మంచి చేస్తుండటం, ప్రజాదర్బార్ పేరుతో ప్రజల సమస్యలు తెలుసుకుని అధికారయంత్రాంగంతో కలసి పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నారు. ఇందులోభాగంగా స్కావెంజర్స్ కాలనీలో నివాసముంటున్న వారికి పట్టాలు ఇవ్వాలని, ఇందుకు ఇన్‌ఛార్జి సుగుణమ్మ తమ న్యాయం చేసి సహకరించాలని పుష్పావతియాదవ్ కోరారు. దీనిపై ఆమె సానుకూలంగా స్పందించడం జరిగింది.

## తిరుపతిలో ఆర్పీఎఫ్ డ్రై కాంటీన్ ప్రారంభం



తిరుపతి కార్పొరేషన్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త: రైల్వే రక్షణ దళ సిబ్బందికి మరింత సంక్షేమం, సౌకర్యం అందించాలనే ఉద్దేశంతో ఆర్పీఎఫ్ డ్రై కాంటీన్‌ను తిరుపతి ఆర్పీఎఫ్ బ్యారక్స్‌లో ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని దక్షిణ మధ్య రైల్వే ప్రధాన భద్రతా కమిషనర్ మిస్ అరోమా సింగ్ ఠాకూర్ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని గౌరవంగా అలంకరించిన అతిథుల్లో టి.మురళీకృష్ణ (డివిజనల్ సెక్యూ రిటీ కమిషనర్, ఆర్పీఎఫ్/గుంటకల్), కె.రాజగోపాలరెడ్డి (అసిస్టెంట్ సెక్యూరిటీ కమిషనర్, ఆర్పీఎఫ్/రేణిగుంట), హర్షిత ఉన్నారు. మిస్ అరోమా సింగ్ ఠాకూర్ రైల్వే విభాగంతో సంప్రదింపులు జరిపి క్యాంటీన్‌కి అవసరమైన నిధులను సమకూర్చారు. సిబ్బంది అవసరాలను గమనించి, ఈ అవసరమైన వసతిని అందుబాటులోకి తీసుకురావడంలో ఆమె కీలకపాత్ర పోషించారు. ఈ క్యాంటీన్ దక్షిణ మధ్య రైల్వే ఆర్పీఎఫ్ సిబ్బంది మానసిక, శారీరక సంక్షేమం కోసం చేపట్టిన చర్యలకు ప్రాముఖ్యతనిచ్చే విధంగా నిలిచింది. ఈ క్యాంటీన్ స్థాపనలో తిరుపతి ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ కె.మధుసూదన్ అంకితభావం, కృషి అభినందనీయం. గుంతకల్ డివిజన్‌కు చెందిన అందరి ఇన్స్పెక్టర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని, ఈ అభివృద్ధిని ఆనందంగా, ఉత్సాహంగా జరుపుకున్నారు.

## డిసిహెచ్‌ఎస్‌గా పద్మాంజలి బాధ్యతలు స్వీకరణ

చిత్తూరు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త: జిల్లా వైద్యశాలల సమన్వయ అధికారి (డిసిహెచ్‌ఓ)గా డాక్టర్ పద్మాంజలి బుధవారం చిత్తూరు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలోని డిసిహెచ్‌ఎస్ ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో గైనకాలజిస్టుగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ పద్మాంజలి పదోన్నతిపై జిల్లా వైద్యశాలల సమన్వ అధికారిగా నియమితులయ్యారు. ఈ మేరకు ఇప్పటి వరకు డిసిహెచ్‌ఎస్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ప్రభావతి నుండి డాక్టర్ పద్మాంజలి బాధ్యతలు స్వీకరించారు.

**గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి**

చిత్తూరు-తిరుపతి రహదారిలో మురకంబట్టు వద్ద దొడ్డిపల్లి బ్రిడ్జిపై బుధవారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతి చెందాడు. చిత్తూరు ఆఫీసర్స్ లేన్‌కు చెందిన పార్థసారథి సైకిల్‌పై మురకంబట్టు వైపు వెళ్తుండగా ఎదురుగా వస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు మృతదేహంను పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రభుత్వ బడుల్లోనే విద్యార్థులు

**- జిల్లా విద్యాశాఖ అధికారి వరలక్ష్మి**



చిత్తూరు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త: ప్రభుత్వ బడుల్లోనే విద్యార్థులను చేర్పిద్దామని యుటిఎఫ్ రూపొందించిన పోస్టర్‌ను బుధవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలోని డిఇఓ ఛాంబర్‌లో జిల్లా విద్యాశాఖ అధికారి వరలక్ష్మి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఇఓ వరలక్ష్మీ మాట్లాడుతూ అమ్మ ఆప్యాయత, మానవత్వం పరిమళం, ఎదుటివారు కష్టాల్లో వుంటే సహాయపడటం, జట్టుతత్వం, ఎలాంటి పరిస్థితుల్లోనైనా ఎదుర్కొనే ధైర్యం, ఎదుటివారితో గౌరవంగా మెలగడం, సమాజంలో ఎలా జీవించాలో నేర్పడం, నైతిక విలువలు, సమాజం పట్ల బాధ్యత కలిగి వుండాలనే స్పృహ ప్రభుత్వ పాఠశాల నేర్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యుటిఎఫ్ కార్యదర్శి జివి రమణ, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.సోమశేఖర్‌నాయుడు, ఎన్.మణిగండన్‌లు, జిల్లా నాయకులు రెహెనాబేగం, రెడ్డప్ప నాయుడు, ఎస్‌పి భాషా, ఎం.పార్థసారథి, డి.ఏకాంబరం, కె.గణేష్ కుమార్, ఎంవి రమణ, సాధన కుమార్, సర్దార్, ఎస్‌సి రాజేష్‌కుమార్, సురేష్‌బాబు, గంగాప్రసాద్, రాజు, సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

## అశ్రునయాల మధ్య పోలీసు జెపి అంత్యక్రియలు



చౌడేపల్లి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త: బెంగళూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై తిరుపతి నారాయణాద్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన కానిస్టేబుల్ జయప్రకాష్ అంతిమయాత్ర అశ్రునయనాల మధ్య జరిగింది. మృతుడి సొంత గ్రామమయిన మండలంలోని చింతమాకులపల్లి పంచాయతీ బయపల్లిలో అంతిమ సంస్కారం నిర్వహించారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మృతుడు జయప్రకాష్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపాడు. కుటుంబాన్ని ఆదుకొంటామని భరోసా ఇచ్చారు. దహనక్రియలకు రూ.లక్షను మృతుడి భార్య కిరణ్మయికి అందించారు. మదనపల్లి తాలూకా సిఐ కళా వెంకట్రమణ, ఎస్ఐ నాగేశ్వరరావు, పోలీసు సిబ్బంది, గ్రామస్తులు అంతియాత్రలో పాల్గొన్నారు.

## శేషవాహనంపై శ్రీరామచంద్రుడి దరహాసం



తవణంపల్లె, ఏప్రిల్ 9 ప్రభాతవార్త: మండలంలోని అరగొండ శ్రీకోదండరామ స్వామి దేవస్థానంలో జరుగుతున్న శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి శ్రీసీతా సమేతుడైన శ్రీరామ చంద్రమూర్తి శేషవాహనంపై అరగొండ గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు అభయహస్తం అందించారు. ఆలయంలో ఈనెల 6నుండి శ్రీరామనవమి ఉత్సవాలు జరుగుతున్న విషయం విధితమే. ఇందులో భాగంగా నాలుగవ రోజు బుధవారం స్వామివారికి శేషవాహనసేవను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి అరగొండ, పైమాఘంకు చెందిన ఆర్యవైశ్య కులస్థులు ఉభయదారులుగా వ్యవహరించి ఉదయం ఆలయంలో అర్చకులు స్వామివారి మూల విరాట్‌కు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి,అలంకరించి ప్రత్యేక పూజలు చేసి దూప దీప నైవేద్యాలను సమర్పించారు. అనంతరం రాత్రి అర్చకుల పూజలందుకున్న స్వామి, అమ్మవార్లు అలంకరించిన శేషవాహనంపై అధిరోహించి మంగళ వాయిద్యాలు, బాణా సంచా పేలుళ్ళ నడుమగ్రామ పురవీధుల గుండా ఘనంగా ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు ప్రసాద్‌స్వామి. ఉత్సవ నిర్వహకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.